# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక








సంపుటి : 01 సంచిక : 162 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజిలు : 08, వెల రూ. 5రూ/ శనివారం - 05 - అక్టోంబర్- 2024

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


## పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. భారత్‌పై తీవ్ర ప్రభావం!

చమురు దిగుమతుల్లో 80% గల్ఫ్ నుంచే..

పశ్చిమాసియాతో సన్నిహిత వాణిజ్య సంబంధాలు

అక్కడ ఉద్యోగాల్లో 90 లక్షల మంది భారతీయులు



న్యూఢిల్లీ, అక్టోబరు 2: ఇరాన్ నుంచి క్షిపణులు ఇజ్రాయెల్‌పైకి దూసుకెళ్తున్నాయి.. ఇజ్రాయెల్ దళాలు లెబనాన్‌లో దాడులు జరుపుతున్నాయి.. మనకు కొన్ని వేల కి.మీ.ల దూరంలో ఈ పరిణామాలు జరుగుతున్నా.. మన మీద ఇవి తీవ్ర ప్రభావం చూపే మిగతా 2లో

## పుణేలో కూలిన ప్రైవేటు హెలికాప్టర్..ముగ్గురి మృతి

ప్రైవేటు విమానయాన సంస్థకు చెందిన హెలికాప్టర్ కూలిపోవడంతో ఇద్దరు పైలట్లు, ఒక ఇంజనీరు మరణించారు.



పుణే, : ప్రైవేటు విమానయాన సంస్థకు చెందిన హెలికాప్టర్ కూలిపోవడంతో ఇద్దరు పైలట్లు, ఒక ఇంజనీరు మరణించారు. మహారాష్ట్రలోని పుణే జిల్లాలో బుధవారం ఉదయం ఈ ప్రమాదం జరిగినట్టు పోలీసులు తెలిపారు. అదే హెలికాప్టర్‌ను మిగతా 2లో

ఆ కుటుంబం పెట్టిన పోస్టు చూసి చాలా బాధపడ్డా..


## నా ఉద్దేశం అది కాదు



- హనుమకొండలో మంత్రి కొండా సురేఖ మీడియా సమావేశం
- కేటీఆర్ వ్యాఖ్యలతో భావోద్వేగానికి గురైనట్లు వెల్లడి
- ఆయనపై విమర్శలు చేసే క్రమంలోనే అనుకోకుండా ఓ కుటుంబాన్ని ప్రస్తావించానన్న మంత్రి
- ఇప్పటికే ఎక్స్ వేదికగా సమంతకు క్షమాపణలు
- అక్కినేని ఫ్యామిలీపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటన

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడంతోనే భావోద్వేగానికి గురైనట్లు మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఆయనపై విమర్శలు చేసే క్రమంలోనే అనుకోకుండా ఓ కుటుంబాన్ని ప్రస్తావించాల్సి వచ్చిందని తెలిపారు. ఇవాళ హనుమకొండలో మంత్రి కొండా సురేఖ మీడియా సమావేశం నిర్వహించి, మాట్లాడారు. తనకు ఎవరిమీద వ్యక్తిగత ద్వేషం లేదని చెప్పిన మంత్రి.. మిగతా 2లో

## శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు



ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం తిరుమలకు వెళ్లనున్నారు.

ఈ సందర్భంగా సతీ సమేతంగా శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు.

శుక్రవారం సాయంత్రం 4 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమలకు బయలుదేరతారు.

ఈ నెల 7న సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

ఢిల్లీలో కేంద్రం పెద్దలను కలవనున్న చంద్రబాబు

ఢిల్లీలో కేంద్రం పెద్దలను కలవనున్న చంద్రబాబు ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతోనూ సమావేశంఅమరావతికి నిధుల సాయంపై చర్చ ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 7న ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. హస్తినలో ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కొందరు కేంద్ర మంత్రులను కలవనున్నారు. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన సందర్భంగా ప్రపంచబ్యాంకు ప్రతినిధులతోనూ సమావేశం కానున్నారు. అమరావతికి నిధుల సాయంపై చర్చించనున్నారు. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో భేటీ సందర్భంగా విశాఖ రైల్వే జోన్, పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించనున్నారు.

అమరావతి: ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం తిరుమలకు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా సతీ సమేతంగా శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరి రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమలకు బయలుదేరతారు. రాత్రి 9 గంటలకు శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సతీ సమేతంగా పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. రాత్రికి తిరుమలలోనే బస చేస్తారు.కాగా శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు శుక్రవారం జరిగే ధ్వజారోహణం కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఉండవల్లి నుంచి శుక్రవారం సాయంత్రం 4 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి గన్నవరం విమానాశ్రయం చేసుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి 5.30 గంటలకు రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమల చేరుకుంటారు. మిగతా 2లో

ఎంపీ అవినాష్ వ్యాఖ్యలను

## ఖండించిన బీటెక్ రవి


వివరాలు 2లో..

- పులివెందులలో ఇష్టానుసారంగా మట్కా, జూదం నడిపిస్తున్నారంటూ కడప ఎంపీ అవినాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తీవ్రంగా ఖండించారు.
- గడిచిన ఐదు సంవత్సరాలు మట్కా డబ్బులతో ఫ్లెక్సీలు కట్టించుకుంది ఎవరో పులివెందుల ప్రజలకు తెలుసన్నారు.
- అక్రమ మైనింగ్ వ్యాపారం చేసింది వైఎస్ కుటుంబమే అంటూ వ్యాఖ్యలు చేశారు.

అతిధిగృహంకే

## పరిమితమైన డిప్యూటీ సీఎం

- జ్వరంతో బాధపడుతున్న డిప్యూటీ సీఎం పవన్
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జ్వరంతో బాధపడుతున్నారు. బుధవారం నుంచి తీవ్ర జ్వరంతో ఉపముఖ్యమంత్రి ఇబ్బందిపడుతున్నారు.
- జ్వరం కారణంగా వైద్య బృందం పవన్ వద్దకు చేరుకుని చికిత్స అందించారు.
- తిరుపతిలో వారాహి సభ జరుగనుంది. అయితే జ్వరంతోనే ఈ సాయంత్రం జరిగే వారాహి సభలో పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు.
- అతిధిగృహంకే పరిమితమైన డిప్యూటీ సీఎం ఈరోజు అందుబాటులో ఉన్న నాయకులతో భేటీ అయ్యారు.


వివరాలు 2లో..

టీటీడీ లడ్డూ వివాదం...

## ఒక్కొక్కటిగా నిజాలు వెలుగులోకి


వివరాలు 2లో..

- మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో టీటీడీకి సరఫరా చేసిన కల్తీ నెయ్యి అంశంలో నిజాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు.
- ఏఆర్ ఫుడ్స్ కంపెనీ నెలకు ఉత్పత్తి చేసే నెయ్యి కేవలం రూ.16 టన్నులు మాత్రమేనని టీటీడీ టెక్నికల్ కమిటీ నిర్ధారించిందని తెలిపారు.

## తిరుమల జోలికి వెళ్లొద్దు

- తిరుమల జోలికి వెళ్లొద్దంటూ సీఎం చంద్రబాబును వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి హెచ్చరించారు.
- "మీ కుళ్లు రాజకీయాలకు దేవుడిని వాడుకోవద్దు.
- హిందువుల మనోభావాలు దెబ్బతీస్తే నాశనమైపోతారు' అంటూ విజయసాయి ట్వీట్ చేశారు.


వివరాలు 2లో..

అమరావతి: తిరుమల జోలికి వెళ్లొద్దంటూ సీఎం చంద్రబాబును వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి హెచ్చరించారు. "మీ కుళ్లు

## రాష్ట్ర ప్రజలకు దసరా కానుక.. పండగ లోపే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు


వివరాలు 2లో..

అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకంగా ఈ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన పైలట్ ప్రాజెక్టు లో భాగంగా ప్రజలు, మేధావుల నుంచి వచ్చిన సూచనలతో రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిస్థాయిలో కుటుంబ డిజిటల్ కార్డుల కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు.

అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకంగా ఈ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో మిగతా 2లో

రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోంది...

## మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే

- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన పార్టీ శ్రేణులతో జగన్ భేటీ
- ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలకు భరోసా కల్పించిన వైసీపీ అధినేత
- చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారాయని విమర్శ
- వైసీపీ, టీడీపీ మధ్య తేడాను ప్రజలు గమనించారని వ్యాఖ్య
- రాష్ట్రంలో పరిపాలన, శాంతిభద్రతలు లేవని.. ఇష్టమొచ్చినట్లుగా దొంగ కేసులు పెట్టి రెడ్‌బుక్ పాలన సాగిస్తున్నారని చెప్పారు.
- గాంధీజీ, లాల్‌బహుదూర్‌శాస్త్రిల జయంతి సందర్భంగా బుధవారమిక్కడ తాడేపల్లి ప్యాలెసలో వారి చిత్రపటాలకు ఆయన నివాళులు అర్పించారు.



ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జడ్పీటీసీ, ఇతర నాయకులతో మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలకు వైఎస్ జగన్ భరోసా కల్పించే ప్రయత్నం చేశారు. రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోందని, మిగతా 2లో

# తిరుమల జోలికి వెళ్లొద్దు



## మొదటి పేజీ తరువాయి

అంటూ విజయసాయి ట్వీట్ చేశారు. మరోవైపు, పురందేశ్వరిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలంటూ విజయసాయిరెడ్డి డిమాండ్ చేశారు. 'తిరుమల లడ్డూ ప్రసాదాల విషయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి కనీస ఇంగితజ్ఞానం లేకుండా అత్యున్నత న్యాయస్థానాన్ని, న్యాయమూర్తులను తప్పు పడుతూ వారి ప్రతిష్టకు భంగం కలిగించేలా అగౌరవపరుస్తూ చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధం. కోర్టు ధిక్కారం... ఆమెపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.' అని ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 'పురందేశ్వరి మొత్తం మీద సుప్రీంకోర్టుదే తప్పు అని తేల్చారు. చంద్రబాబు రాజ్యాంగ పదవిలో ఉన్నాడు కాబట్టి ఆయన ఏదైనా అనొచ్చంట... ఏమమ్మా! మరి న్యాయవ్యవస్థ కూడా రాజ్యాంగ వ్యవస్థే కదా! తమరికి తెలియదా? అంత చిన్న విషయానికే న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేస్తారా? అని చిరాకు పడిపోయారు పురందేశ్వరి. ఆమెది భావాతీతమైన ఆవేదన అనుకోవాలి మరి. కోర్టులు, దేవుడి కంటే చంద్రబాబే గొప్పవాడు అన్నట్లుంది పురందేశ్వరి వైఖరి. ఈ వందేళ్లలో తిరుమల ఆలయానికి నారా, నందమూరివారు చేసిన డ్యామేజీ మరి ఎవరూ చేయలేదు. ఇంకెన్ని ఘోరాలు చూడాలో గోవిందా... గోవిందా.. లడ్డూ ప్రసాదాల విషయంలో చంద్రబాబు హిందువుల మునోభావాలను దెబ్బతీయటమే కాకుండా మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేశారు.' అని విజయసాయిరెడ్డి మండిపడ్డారు.

# రాష్ట్ర ప్రజలకు దసరా కానుక.. పండగ లోపే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

## మొదటి పేజీ తరువాయి

మాట్లాడిన ఆయన పైలట్ ప్రాజెక్టు లో భాగంగా ప్రజలు, మేధావుల నుంచి వచ్చిన సూచనలతో రాష్ట్ర వ్యాప్తంగా పూర్తిస్థాయిలో కుటుంబ డిజిటల్ కార్డుల కార్యక్రమాన్ని ప్రారంభిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పూర్తయిన డబుల్ బెడ్ రూమ్‌లను అర్హులకు ఈ దసరా కానుకగా అందించబోతున్నామని ప్రకటించారు. ఎన్ని కుట్రలు పన్నినా, ఎన్ని అభియోగాలు మోపినా పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వానికి ముఖ్యమని పొంగులేటి స్పష్టం చేశారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకంగా ఈ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తోందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని ఆర్భాటంగా చెప్పి సుమారు 1 లక్ష 33 వేల ఇండ్లకు టెండర్లు పిలిచారన్నారు. వాటిలో కేవలం 65-66 వేల ఇండ్లు మాత్రమే పూర్తి చేసి మిగతా వాటిని గాలికి వదిలేశారని విమర్శించారు. మేము వచ్చాక భేషజాలకు పోకుండా గత ప్రభుత్వం అసంపూర్ణంగా వదిలేసిన అనేక ఇండ్లను ఈ తొమ్మిది నెలల్లోనే పూర్తి చేశామన్నారు. సీఎం ఆదేశాలతో పూర్తయిన ఇండ్లను రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లోని నిరుపేదలకు ఈ దసరా కానుకగా అందించబోతున్నామని ప్రకటించారు. మీ తాటాకు చప్పుళ్లకు బయపడేది లేదు:గత పదేళ్లు బీఆర్ఎస్ బడా బాబులు అనేక చెరువులు, నాలాలు కబ్జాలు చేశారు. దాని ఫలితంగా అనేక మంది సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో వరదలు వస్తే బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితి ఉందన్నారు. అధికారంలో ఉండగా కబ్జాలు తొలగించాలని స్టేట్ మెంట్లు ఇచ్చిన కేటీఆర్ ఇవాళ రాజకీయ లబ్ధి కోసం, స్వార్థంతో ఈ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. మూసీ సుందరీకరణ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. మూసీ నిర్వాసితులకు 15 వేల ఇండ్లు కేటాయించాం. ఇంకా అవసరం అయితే మరో నాలుగైదు వేల ఇండ్లు పేదలకు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదని హెచ్చరించారు. పింక్ మీడియాతో సామాన్య ప్రజలను రెచ్చగట్టాలని చూస్తే ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. ప్రజలు రెండు సార్లు బుద్ధి చెప్పినా మారకపోవడం బాధాకరం అన్నారు. ప్రతిపక్షం సహేతుకమైన సలహాలు ఇస్తే స్వీకరించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కానీ డబ్బులిచ్చి కొంత మంది చేత ప్రభుత్వంపై అబండాలు వేసినంత మాత్రాన మా దృష్టిని మళ్లించలేరన్నారు.

# ఎంపీ అవినాష్ వ్యాఖ్యలను ఖండించిన బీటెక్ రవి

## మొదటి పేజీ తరువాయి



కడప, : పులివెందులలో ఇష్టానుసారంగా మట్కా, జూదం నడిపిస్తున్నారంటూ కడప ఎంపీ అవినాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి తీవ్రంగా ఖండించారు. గడిచిన ఐదు సంవత్సరాలు మట్కా డబ్బులతో ఫ్లెక్సీలు కట్టించుకుంది ఎవరో పులివెందుల ప్రజలకు తెలుసన్నారు. అలాగే అక్రమ మైనింగ్ వ్యాపారం చేసింది వైఎస్ కుటుంబమే అంటూ వ్యాఖ్యలు చేశారు. వైఎస్ కుటుంబం రాజకీయ పునాదులు అక్రమ మైనింగ్ ద్వారా మొదలైందన్నారు. 40 ఏళ్లుగా అక్రమ మైనింగ్ వ్యాపారం వైఎస్ కుటుంబం కనుసన్నల్లోనే జరిగిందన్నారు. కొత్తపల్లె గ్రామంలో జరిగిన ఒక వివాహేతర సంబంధ హత్య కూడా కూటమి ప్రభుత్వం మీద నెపం వెయ్యడం మంచి పద్ధతి కాదన్నారు. డైనమేట్లతో ఎన్నో కుటుంబాలను ఛిద్రం చేసింది వైఎస్ కుటుంబమే అంటూ కామెంట్స్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎక్కడ అక్రమ మైనింగ్ వ్యాపారం చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మట్కాను పులివెందుల నియోజకవర్గంలో కూకటివేళ్ళతో పేకలించడం జరిగిందని బీటెక్ రవి స్పష్టం చేశారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తతలు.. భారత్‌పై తీవ్ర ప్రభావం!

## మొదటి పేజీ తరువాయి

పశ్చిమాసియాతో భారత్‌కు సన్నిహిత సంబంధాలు ఉండటమే దీనికి కారణం. చమురు దిగుమతులు, పలు రకాల ఉత్పత్తుల ఎగుమతులు, గల్ఫ్ దేశాల్లో కొన్ని లక్షల మంది భారతీయులు పని చేస్తుండటం.. వీటన్నింటిపైనా ప్రభావం కనిపించే అవకాశం ఉంది. చమురు: పెట్రోల్, డీజిల్ తదితర చమురు అవసరాలకు మనం పశ్చిమాసియా మీదే అత్యధికంగా (దిగుమతుల్లో దాదాపు 80%) ఆధారపడి ఉన్నాం. అక్కడి నుంచి వచ్చే చమురు సరఫరాలో ఏ కొంచెం ఇబ్బందులు తలెత్తినా మన మీద తక్షణం ప్రభావం పడుతుంది. ప్రస్తుత ఉద్రిక్తతల నేపథ్యంలో అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు భారీగా పెరిగాయి. ఈ ధరలకు అనుగుణంగానే దేశంలో పెట్రో ధరలను సవరిస్తున్న సంగతి తెలిసిందే. చమురు ధరలు పెరిగితే రవాణాఛార్జీలు పెరిగి నిత్యావసరాల ధరలు పెరిగిపోతాయి. వాణిజ్యం: పశ్చిమాసియాతో భారత్‌కు వాణిజ్యపరంగా సన్నిహిత సంబంధాలున్నాయి. మన దేశం నుంచి అక్కడికి యంత్రాలు, ఔషధాల తదితర పలు రకాల ఉత్పత్తులు ఎగుమతి అవుతుంటాయి. అక్కడి నుంచి మనకు చమురు, సహజ వాయువు, ఎరువులు దిగుమతి అవుతాయి. ప్రస్తుతం ద్వైపాక్షిక వాణిజ్యం 1,95,000కోట్ల డాలర్లుగా (రూ.16,36,949 కోట్లు) ఉంది. దీంతోపాటు గల్ఫ్ దేశాల నుంచి భారత్‌లోకి గణనీయమైన స్థాయిలో పెట్టుబడులు వస్తున్నాయి. భారత్‌లోని మౌలిక సదుపాయాల (ఇన్‌ఫ్రా) కంపెనీలు, టెక్ స్టార్టప్‌లు తదితర రంగాల్లో గల్ఫ్ పెట్టుబడులు ఉన్నాయి. పలు గల్ఫ్ దేశాలతో భారత్.. 'ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్'ల దిశగా ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఒప్పందాలు కుదిరితే వాణిజ్యం, పెట్టుబడులు మరింత పెరుగుతాయి. కానీ, పశ్చిమాసియాలో అస్థిర పరిస్థితులు తలెత్తితే వీటన్నింటిపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి.

# పుణేలో కూలిన ప్రైవేటు హెలికాప్టర్..ముగ్గురి మృతి

తమ పార్టీ అద్దెకు తీసుకుందని, మంగళవారం ఆ హెలికాప్టర్‌లో తాను బీడ్ జిల్లాలోని పార్లీకి ప్రయాణించానని, బుధవారం కూడా ముంబై నుంచి రాయ్‌గడ్‌కు అదే హెలికాప్టర్‌లో తాను ప్రయాణించాల్సి ఉండగా, అంతలోనే ఈ దుర్ఘటన జరిగిందని ఎన్సీపీ మహారాష్ట్ర అధ్యక్షుడు, లోక్‌సభ సభ్యుడు సునీల్ తత్కరే పీటీఐకి తెలిపారు. అది ఢిల్లీలోని హెరిటేజ్ ఏవియేషన్ సంస్థకు చెందిన అగస్టా-109 హెలికాప్టర్ అని డీజీసీఏ అధికారి ఒకరు చెప్పారు. మరోవైపు, భారత వైమానిక దళం(ఐఏఎఫ్)కు చెందిన హెలికాప్టర్‌లో సాంకేతిక సమస్య తలెత్తడంతో బుధవారం బిహార్ రాష్ట్రం ముజఫర్‌పూర్ జిల్లాలోని వరద నీటిలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. పొరుగునున్న దర్భంగా ప్రాంతంలో వరద బాధితుల కోసం ఆహారపదార్థాలను జారవిడిచి తిరిగి వస్తుండగా సాంకేతిక సమస్య ఏర్పడిందని జిల్లా కలెక్టర్ సుబ్రత్ కుమార్ సేన్ చెప్పారు.

# శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం చంద్రబాబు



పద్మావతి అతిథిగృహంలో కొంతసేపు విశ్రాంతి తీసుకుని రాత్రి 7.40 గంటలకు బేడి ఆంజనేయ స్వామిని దర్శించుకుంటారు. అనంతరం మాఢవీధుల్లో జరిగే పెద్దశేష వాహన సేవలో పాల్గొంటారు. రాత్రి 9.20 గంటలకు పద్మావతి అతిథిగృహం చేరుకుని రాత్రికి అక్కడే బసచేస్తారు. శనివారం ఉదయం 7.35 గంటలకు పాంచజన్యం వెనుక నిర్మించిన వకుళమాత నూతన కేంద్రీయ వంటశాలను ప్రారంభిస్తారు. అనంతరం 9 గంటలకు రేణిగుంట ఎయిర్ పోర్టుకు చేరుకుని అక్కడి నుంచి బయలుదేరి హైదరాబాద్ వస్తారు. కాగా తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు గురువారం అంకురార్పణ జరగనుంది. దీనిలో భాగంగా ఈరోజు సాయంత్రం ఆలయంలో సేనాధిపతిని సుందరంగా అలంకరించి విశేష సమర్పణ కావిస్తారు. అనంతరం రాత్రి 7 గంటలకు మాడవీధులగుండా ఊరేగింపు నిర్వహిస్తా రు. తర్వాత రంగనాయక మండపంలో ఆస్థానం నిర్వహిస్తారు. యాగశాలలో అర్చకస్వాములు కైంకర్యాలు నిర్వహించి అంకురార్పణ(బీజవాపం) నిర్వహిస్తా రు. దీంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు మొదలవుతాయి. ఇక, శుక్రవారం సాయంత్రం 5.45 నుంచి 6 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణం, రాత్రి పెద్దశేష వాహనాలతో వాహన సేవలు ప్రారంభంకానున్నాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు కంకణ భట్టాచార్యులుగా గోవిందాచార్యులు వ్యవహరిస్తారు. సీఎం చంద్రబాబు నాయుడు రేపు కుటుంబ సమేతంగా తిరుమల కు వెళ్లనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆయన స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించనున్నారు. శుక్రవారం సాయంత్రం గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి సాయంత్రం 6 గంటలకు తిరుమలకు చేరుకుంటారు. ముందుగా ఆయన భార్య భువనేశ్వరితో కలిసి బేడి ఆంజనేయస్వామి ఆలయం నుంచి పట్టు వస్త్రాలతో తీసుకుని ఊరేగింపుగా శ్రీవారి ప్రధాన ఆలయానికి చేరుకుంటారు. అనంతరం కాసేపు ఆలయంలోనే వారు గడపనున్నారు. అదేవిధంగా 2025 వార్షిక సంవత్సరం క్యాలెండర్లను టీటీడీ (%ుఌ%) అధికారుల సమక్షంలో సీఎం చంద్రబాబు ఆవిష్కరిస్తారు. శనివారం ఉదయం 7.35క వకుళా మాత వంటశాలను ప్రారంభిస్తారు. అనంతరం సీఎం నేరుగా తిరుమల నుంచి రేణిగుంట ఎయిర్‌పోర్టుకు అక్కడి నుంచి విజయవాడకు చేరుకుంటారు. ఏపీ సీఎం చంద్రబాబు ఈ రోజు(బుధవారం) స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నంలో పర్యటించారు. ఈ క్రమంలో అక్కడ నిర్వహించిన గాంధీ జయంతి వేడుకలకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం పై సంచలన ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం పట్టణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం ఆరోపించారు. ఈ క్రమంలో బందర్ పోర్టు పనులను ఆకస్మిక తనిఖీ చేశామని తెలిపారు. 3669 పీపీ మోడల్‌లో 2025 అక్టోబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేయాల్సి ఉంది. కానీ ఇప్పటి వరకు రూ.885కోట్ల పనులు మాత్రమే జరిగాయి. ఈ నేపథ్యంలో డెవలపర్‌ని పిలిచి డెడ్ లైన్ పెడతానని అన్నారు. పోర్ట్ పనులు పూర్తి చేయకపోతే చర్యలు ఉంటాయని సీఎం హెచ్చరించారు. పోర్ట్ ఫైనల్ ప్రాజెక్టుకు 3,696 ఎకరాలు అవసరం. ఇది పూర్తయితే మచిలీపట్నం వేగంగా అభివృద్ధి చెందుతుంది. అమరావతికి దగ్గరగా ఉండే ఓడరేవు ఇది. ఎంతోమంది ఈ ఓడరేవు కోసం పెద్దపెద్ద ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. అన్ని ప్రాంతాలకు మంచి జరగాలనే నేపథ్యంలో రాజధాని పోర్టుగా దీన్ని అభివృద్ధి చేస్తామని సీఎం అన్నారు. ఈ సారి బందర్ పోర్టు పూర్తి చేసి చూపిస్తాం అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ నెల 7న ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. హస్తినలో ఆయన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, కొందరు కేంద్ర మంత్రులను కలవనున్నారు. సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన సందర్భంగా ప్రపంచబ్యాంకు ప్రతినిధులతోనూ సమావేశం కానున్నారు. అమరావతికి నిధుల సాయంపై చర్చించనున్నారు. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తో భేటీ సందర్భంగా విశాఖ రైల్వే జోన్, పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించనున్నారు.

### రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోంది...

# మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే



మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమే అని అన్నారు. రాజకీయాల్లో విశ్వసనీయత, వ్యక్తిత్వం అనేవి చాలా ముఖ్యమని తెలిపారు. కష్టం వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలబడగలిగితే అదే మనల్ని తర్వాత విజయతీరానికి చేరుస్తుందని కార్యకర్తలతో అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిందని జగన్ తెలిపారు. చంద్రబాబు అబద్ధాలు ఇప్పుడు మోసాలుగా మారాయని దుయ్యబట్టారు. చంద్రబాబు మోసాలపై క్రమంగా ప్రజల్లో ఆగ్రహం పెరుగుతోందని అన్నారు. వైసీపీ, టీడీపీ మధ్య తేడాను ప్రజలు గమనించారని తెలిపారు. వైసీపీ కార్యకర్తలు కేసులకు భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్యాయమైన పాలన కొనసాగుతోందన్న జగన్.. మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. తాను ముఖ్యమంత్రి సీట్లో ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్‌రెడ్డి అన్నారు. గాంధీజీ, లాల్‌బహుదూర్‌శాస్త్రిల జయంతి సందర్భంగా బుధవారమిక్కడ తాడేపల్లి ప్యాలెసలో వారి చిత్రపటాలకు ఆయన నివాళులు అర్పించారు. అనంతరం వైసీపీ అనుబంధ విభాగాల అధ్యక్షులతో సమావేశమయ్యారు. 'ముఖ్యమంత్రి సీట్లో నేనుంటేనే పాలన సాగుతుంది. కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే పాలన కుప్పకూలింది. సూపర్ సిక్సులూ లేవు. సూపర్ సెవెన్లూ లేవు. మరోపక్క అబద్ధాలు చెబుతున్నారు. స్కూళ్లు పోయాయి.. చదువులూ పోయాయి.. ఆస్పత్రులూ పోయాయి. ఆరోగ్యశ్రీలూ పోయాయి. ఆసరా పోయింది.. డోర్ డెలివరీ పోయింది. వ్యవసాయం పోయింది. పెట్టుబడి సాయం పోయింది. ఉచిత బీమా పోయింది.. ఆర్బీకేలూ పోయాయి.. ఇలా అన్నీ పోయాయి. వ్యవసాయం, చదువులు, వైద్యం మూడు రంగాలూ తిరోగమనంలోకి వెళ్లిపోయాయి' అని ఆరోపించారు. రాష్ట్రంలో పరిపాలన, శాంతిభద్రతలు లేవని.. ఇష్టమొచ్చినట్లుగా దొంగ కేసులు పెట్టి రెడ్‌బుక్ పాలన సాగిస్తున్నారని చెప్పారు. విజయవాడ వరద బాధితులకు ఎన్యుమరేషన్ కూడా చేయలేకపోతున్నారని.. వరదలో మునిగిన ఇళ్లు, నష్టం సమాచారాన్ని సేకరించలేని, సహాయం చేయలేని పరిస్థితి ఉందని తెలిపారు. పారదర్శకత లేకుండా నచ్చినోళ్లకే, ఇవ్వాలనుకున్నవాళ్లకే సాయం చేశారని ఆరోపించారు. 4 నెలలకే ప్రభుత్వంపై వ్యతిరేకత తారస్థాయికి చేరుకుందని.. ఇది అర్థమై రకరకాల అంశాలను తీసుకొచ్చి జనం దృష్టి మళ్లిస్తున్నారని వ్యాఖ్యానించారు. వైసీపీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయడానికి కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. జాతీయ స్థాయిలో పార్టీలేవీ లేనంతగా వైసీపీని బలోపేతం చేయాలని పిలుపిచ్చారు. ఇందుకు కార్యకర్తల్లో 'స్పార్క్' ఉండాలన్నారు.

### ఒకరోజు ముందే బెంగళూరుకు!

ఎన్నికల్లో ఘోరపరాజయం దరిమిలా జగన్ ప్రతి శుక్రవారం బెంగళూరు యలహంక ప్యాలెసకు వెళ్తున్నారు. పని ఉంటే తాడేపల్లి వస్తున్నారు. గత శుక్రవారం వెళ్లి మంగళవారమే వచ్చారు. తాజాగా శుక్రవారం కాకుండా గురువారమే ఆయన బెంగళూరు వెళ్తున్నట్లు వైసీపీ వర్గాలు తెలిపాయి.

# అతిథిగృహంకే పరిమితమైన డిప్యూటీ సీఎం



డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జ్వరంతో బాధపడుతున్నారు. బుధవారం నుంచి తీవ్ర జ్వరంతో ఉపముఖ్యమంత్రి ఇబ్బందిపడు తున్నారు. జ్వరం కారణంగా వైద్య బృందం పవన్ వద్దకు చేరుకుని చికిత్స అందించారు. ఈరోజు సాయంత్రం తిరుపతిలో వారాహి సభ జరుగనుంది. అయితే జ్వరంతోనే ఈ సాయంత్రం జరిగే వారాహి సభలో పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. అయితే నిన్నటి నుంచి అతిధిగృహంకే పరిమితమైన డిప్యూటీ సీఎం ఈరోజు అందుబాటులో ఉన్న నాయకులతో భేటీ అయ్యారు. ఈరోజు జరుగనున్న వారాహి సభలో ఏం మాట్లాడాలన్న అంశంపై నేతలతో పవన్ చర్చించారు. ఈ సాయంత్రం 5 గంటలకు తిరుమల నుంచి తిరుపతికి బయలుదేరనున్న పవన్.. 6 గంటలకు జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద జరగనున్న వారాహి సభలో పాల్గొంటారు. అలాగే పవన్ కళ్యాణ్‌తో టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి సమావేశమయ్యారు. టీటీడీలో చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి పవన్ కళ్యాణ్‌కు అదనపు ఈవో వెంకయ్య చౌదరి వివరించారు. కాగా.. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్.. దీక్ష విరమణ కోసం తిరుమలకు వచ్చారు. నిన్న(బుధవారం) శ్రీవారిని దర్శించుకుని దీక్షను విరమించారు. అక్టోబర్ 1న మధ్యాహ్నం గన్నవరం విమానాశ్రయం నుంచి బయలుదేరిన పవన్ మధ్యాహ్నం 3.30 గంటలకు రేణిగుంట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. నడకమార్గం ద్వారా తిరుమలకు వెళ్లాలనుకున్న ఆయన.. ఎయిర్‌పోర్టు నుంచి అలిపిరి పాదాల మండపం వద్దకు చేరుకున్నారు. మెట్ల మార్గంలో వెళ్లి దీక్ష విరమించనున్నట్టు ఇదివరకే ప్రకటించడంతో... సాయంత్రం 4:50 గంటల ప్రాంతంలో అలిపిరి చేరుకున్నారు. అలిపిరి పాదాల మండపం వద్ద సాష్టాంగ నమస్కారం చేసి పటిష్ఠ భద్రత మధ్య పవన్ కళ్యాణ్ నడక మొదలుపెట్టారు. రాత్రి 9:30 గంటల ప్రాంతంలో తిరుమలకు చేరుకున్నారు. అక్కడి నుంచి గాయత్రి సదన్‌కు చేరుకుని అక్కడే బస చేశారు. నిన్న (గురువారం) ఉదయం తన ఇద్దరు కుమార్తెలతో కలిసి పవన్ శ్రీవారిని దర్శనం చేసుకున్నారు. మహాద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించిన పవన్‌కు టీటీడీ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కుమార్తెలతో కలిసి శ్రీనివాసుడిని ఉపముఖ్యమంత్రి దర్శించుకున్నారు. అయితే చిన్నకుమార్తె పలీనా అంజనిని తొలిసారి మీడియా ముందుకు తీసుకొచ్చిన పవన్.. ఆమె శ్రీవారి దర్శనం కోసం డిక్లరేషన్ ఇచ్చారు. పలీనాతో డిక్లరేషన్ పత్రాలపై పవన్ సంతకాలు చేయించారు. పలీనా అంజని మైనర్ అయినందున తండ్రిగా పవన్ కళ్యాణ్ కూడా ఆ పత్రాలపై సంతకాలు చేశారు. శ్రీవారి దర్శనం సమయంలో వారాహి డిక్లరేషన్ బుక్‌ను స్వామి వారి పాదాల వద్ద ఉంచి పవన్ ఆశీస్సులు పొందారు. ఆ పుస్తకాన్ని చేత పట్టుకొని ఆలయం వెలుపల మీడియాకు ప్రత్యేకంగా చూపించారు. సనాతన ధర్మానికి సంబంధించిన అంశాలతో బుక్‌ను రూపొందించినట్లు సమాచారం. నేటి వారాహి సభలో పుస్తకంలోని అంశాలను ప్రజలకు డిప్యూటీ సీఎం పవన్ తెలియజేయనున్నారు.

# టీటీడీ లడ్డూ వివాదం... ఒక్కొక్కటిగా నిజాలు వెలుగులోకి

అమరావతి, : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో టీటీడీకి సరఫరా చేసిన కల్తీ నెయ్యి అంశంలో నిజాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయని టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ అన్నారు. గురువారం మీడియాతో ... ఏఆర్ ఫుడ్స్ కంపెనీకి నెలకు వెయ్యి టన్నుల నెయ్యి సరఫరా చేసే కెపాసిటీ లేదని టీటీడీ టెక్నికల్ టీమ్ నవంబర్ 8, 2023న తేల్చిందన్నారు. ఏఆర్ ఫుడ్స్ కంపెనీ నెలకు ఉత్పత్తి చేసే నెయ్యి కేవలం రూ.16 టన్నులు మాత్రమేనని టీటీడీ టెక్నికల్ కమిటీ నిర్ధారించిందని తెలిపారు. ఇలాంటి కంపెనీ నెలకు వెయ్యి టన్నుల నెయ్యిని ఎలా సరఫరా చేయగలదో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



### ఏఆర్ ఫుడ్స్‌పై ప్రశ్నలు..

ఏఆర్ ఫుడ్స్ కంపెనీ నెయ్యి స్టోరేజి ట్యాంకు కెపాసిటీ కేవలం 6 టన్నులని వెల్లడించారు. 6 టన్నుల నెయ్యితో 16 టన్నుల కెపాసిటీ గల లారీలను ఏఆర్ ఫుడ్స్ ఎలా నింపగలదని ప్రశ్నించారు. ఏఆర్ ఫుడ్స్ నుంచి నెయ్యితో బయలుదేరిన లారీలు 500 కిలోమీటర్ల దూరాన్ని వారం నుంచి 9 రోజులు ప్రయాణం చేయడం ఏంటని నిలదీశారు. ఏఆర్ ఫుడ్స్‌కు అంత నెయ్యి సరఫరా చేసే కెపాసిటీ లేక నెయ్యి కల్తీ చేసి, సరఫరా చేసేందుకే ఇన్ని రోజుల సమయం పట్టిందని ఆరోపించారు. శ్రీవారి ప్రసాదాలకు వాడే నెయ్యిలో కూడా వైసీపీ నేతలు దోపిడీ చేసేందుకు ఏఆర్ ఫుడ్స్ డెయిరీని అడ్డుపెట్టుకున్నారని ఆధారాలు నిరూపిస్తున్నాయని మండిపడ్డారు.

### అందుకే సిట్..

టీటీడీ టెక్నికల్ టీమ్ రిపోర్టులను కూడా ట్విట్టర్, ఇతర సోషల్ మీడియాలో జగన్ పోస్టు చేయాలన్నారు. సత్యమేవ జయతే అని చెబుతున్న జగన్.. తాము చూపించే ఆధారాలను ప్రజలకు చూపించగలరా అని ప్రశ్నించారు. రూ.39 కోట్ల నెయ్యి కాంట్రాక్టులో వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, వాళ్లకు సపోర్ట్ చేసే అధికారులు పాపాలు చేశారని విమర్శించారు. వైసీపీ చేసిన పాపాలను నిగ్గు తేల్చడానికి కూటమి ప్రభుత్వం సిట్ వేసిందన్నారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలతో త్వరలోనే నెయ్యి కల్తీకి పాల్పడిన దుర్మార్గులను ప్రజల ముందు నిలబెడతామని స్పష్టం చేశారు.

### భక్తులకు పక్కదారి పట్టించేలా.

జీడిపప్పు, కిస్మిస్, నెయ్యి, శ్రీవారి ప్రసాదాల్లో ఎవరెవరు ఎంత దోచుకున్నారో అన్నీ త్వరలోనే కక్కిస్తానని అన్నారు. ఫ్యాటీ యాసిడ్ టెస్ట్ పరికరాలు లేవు గనుకనే ఎన్డీడీబీకి నెయ్యిని టెస్టింగ్‌కు పంపాల్సి వచ్చిందని టీటీడీ చెబుతోందన్నారు. వైసీపీ నేతలు తమ పాపాలను కప్పిపుచ్చుకోవడానికి ప్రజలను, శ్రీవారి భక్తులను ప్రక్కదారి పట్టించేలా అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. వైసీపీ చేసిన పాపాలను ప్రక్షాళన చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. స్వచ్ఛమైన నందిని నెయ్యితోనే శ్రీవారి ప్రసాదాలు తయారు చేపిస్తున్నామని.. భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీడీపీ నేత కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు.

# ఆ కుటుంబం పెట్టిన పోస్టు చూసి చాలా బాధపడ్డా.. నా ఉద్దేశం అది కాదు

ఆ కుటుంబ సభ్యులు పెట్టిన పోస్టు చూసి చాలా బాధపడ్డానని అన్నారు. మంత్రి కొండా సురేఖ ఇంకా మాట్లాడుతూ... "తాను ఏ విషయంలోనైతే బాధపడ్డానో.. ఆ విషయంలో మరొకరిని నొప్పించానని తెలిసి నా వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నాను. నేను పడ్డ బాధ మరొకరు పడకూడదని ఈ నిర్ణయం తీసుకున్నాను. అప్పుడే దీనిపై స్పందిస్తూ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టాను. అయితే, కేటీఆర్ విషయంలో మాత్రం వెనక్కి తగ్గే ప్రసక్తి లేదు. ఆయన క్షమాపణలు చెప్పాల్సిందే. కానీ ఇప్పుడు రివర్స్‌లో నన్ను ఆయన క్షమాపణలు చెప్పాలని కోరడం విడ్డూరంగా ఉంది. ఆయన వ్యవహారం దొంగే.. దొంగా దొంగా అన్నట్లుగా ఉంది. కేటీఆర్ లీగల్ నోటీసుపై న్యాయపరంగా ముందుకెళ్లం జరుగుతుంది" అని మంత్రి సురేఖ అన్నారు. ఇక మంత్రి సురేఖ ఇప్పటికే సమంతకు ఎక్స్ వేదికగా క్షమాపణలు చెప్పారు. తన వ్యాఖ్యల ఉద్దేశం మహిళల పట్ల ఒక నాయకుడి చిన్నచూపు ధోరణిని ప్రశ్నించడమే అంటూ మంత్రి తెలిపారు. కానీ, సమంత మనోభావాలను దెబ్బతీయడం కాదన్నారు. స్వయం శక్తితో ఆమె ఎదిగిన తీరు తనకు ఆదర్శం కూడా అని పేర్కొన్నారు. తన వ్యాఖ్యల పట్ల ఆమె కానీ, సమంత అభిమానులు కానీ మనస్తాపానికి గురైనట్లయితే బేషరతుగా వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని తెలిపారు. అన్యదా భావించవద్దని మంత్రి సురేఖ తన ఎక్స్ పోస్టులో వెల్లడించారు.

# ప్రధాన మంత్రి అవజ్ యోజన గృహల కోసం కేంద్ర మంత్రి ని కలిచినా డా జాడి రామరాజు నేత



హన్మకొండ **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** అక్టోబర్ 4 శుక్రవారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత కేంద్ర హెూంశాఖసహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిచి కన్నాయిగూడెం లోని ఆదివాసీ దళిత బహుజన వర్గాల నిరుపేదలకు ప్రధానమంత్రి గ్రామీణ అవజ్ యోజన గృహాలు కావాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి ని కలిచి విన్నవించారు ఏజెన్సీ ప్రాంత ల దళిత బహుజన వర్గాల నిరుపేదలకు కన్నాయిగూడెం మండలానికి గృహాలు 2500 మంజూరు చేపించాలని విజ్ఞప్తి చేసినారు అదేవిదంగా కన్నాయిగూడెం మండలం లో డ్రైనేజి లు రోడ్లు లేక అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారు కాబట్టి కన్నాయిగూడెం మండల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుండి 50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేపించే విదంగా చూడాలని అన్నారు కేంద్ర మంత్రి ని కలిచినా వారిలో ములుగు జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ దుర్గం సమ్మక్క మహిళా మోర్చా కన్నాయిగూడెం అధ్యక్షురాలు పనుగంటి సంగీత రాజేందర్ రవళి కలిసినారు

## దసరా పండుగకు పొన్నూరు నుంచి స్పెషల్ సర్వీసులు..



పొన్నూరు **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** దసరా పండుగ సందర్భంగా పొన్నూరు ఆర్టీసీ డిపో నుండి స్పెషల్ సర్వీసులు గా హైదరాబాద్ నుండి పొన్నూరు కు పొన్నూరు నుండి హైదరాబాద్ బస్సులు సర్వీసులు నడపబడునని పొన్నూరు ఆర్టీసీ డిపో మేనేజర్ అజిత కుమారి తెలిపారు. స్పెషల్ గా వెళ్ళు బస్సులకు సాధారణ టిక్కెట్లు తో మాత్రమే నడుపుచున్నామని పొన్నూరు పరిసరప్రాంత ప్రజలు దసరా పండుగ స్పెషల్ సర్వీస్ బస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. మరిన్ని వివరాలకు డిపో పని చేయు వేళల్లో కార్యాలయ మేనేజర్ ను సంప్రదించాలని సూచించారు.

## బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి (డి.పి.ఓ) గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన కె.ఎల్.ప్రభాకరరావు.



బాపట్ల **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి (డి.పి.ఓ) గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన కె.ఎల్.ప్రభాకరరావు. అనంతపురం జిల్లా నుంచి బదిలీ పై వచ్చిన ప్రభాకరరావు మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అమలు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ముఖ్యంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిశుభ్రమైన, ఆరోగ్య వంతమైన గ్రామాలను తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తానని చెప్పారు. నూతన డిపిఓ కి బాపట్ల ఇన్చార్జి డిఎల్పీఓ , ఇఓపిఆర్ ఆర్డీ పులి శరత్ బాబు, ఈస్ట్ బాపట్ల పంచాయతీ కార్యదర్శి పల్నాటి శ్రీరాములు, కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

# చిరస్మరణీయులు వెలగపూడి



బాపట్ల **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** బాపట్లకు పట్టణ శోభ కల్పించిన వారిలో అగ్రగణ్యులు ప్రథమ మున్సిపల్ చైర్మన్ వెలగపూడి సుబ్బారావు. ఆయన రోడ్లు,విద్యుత్ వంటి మౌలిక సౌకర్యాల కల్పనకు విశేషంగా కృషి చేశారు. నిజాయితీ, నిబద్ధత కలిగిన న్యాయవాదిగా ఆయన ఖ్యాతి గడించారు.సరస్వతి స్మారక విద్యాసంస్థల కోసం పట్టణం నడిబొడ్డున అర ఎకరం స్థలాన్ని దానం చేశారు. వ్యవసాయ కళాశాల,అర్బన్ బ్యాంక్,ఏవివి పాఠశాల,రోటరీ క్లబ్ వంటి పలు సంస్థల స్థాపనలో ఆయన పాత్ర అద్వితీయమైనది. ఆయన త్యాగం నిరుపమానమైనది. వారి రుణం ఎన్నటికీ తీర్చుకోలేనిది. వెలగపూడి సుబ్బారావు 67వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో చంద్రకళ పార్కులో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ నజీర్ అహ్మద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు





అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీకృష్ణ నగర్ లో వెలసిన శ్రీశ్రీశ్రీ కాళికాదేవి దేవాలయంలో దేవి నవ రాత్రుల ఉత్సవాల సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ శివశక్తి స్వామి వారిచే రెండవ రోజు గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చిన దుర్గామాత. అదేవిధంగా దేవాలయ ప్రాగణంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో క్యామ రాములు కొట్టం నాగేశ్వర్ రెడ్డి మేరవ రాజు తాటికొండ రమేష్ కొట్టం వెంకటకృష్ణారెడ్డి మాగనూరు భాస్కర్ జాలిగి నరసింహ ఎర్ర సత్యనారాయణ ముష్టి శ్రీనివాసులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సెక్షన్ లో బుస్సులు కొడుతున్న నాగు



బాపట్ల **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** టౌన్ ప్లానింగ్ సెక్షన్ కి నేనే రాజు నేనే మంత్రి అంటున్న నాగు, అంతా నా ఇష్టం టైం తో సంబంధం లేదు నేను ఎప్పుడైనా వస్తా నేను ఎప్పుడైనా వెళ్తా అంటున్న నాగు, టౌన్ ప్లాన్ కి గుండెకాయ లాంటి ఎల్టిపీలను దూషించి మాట్లాడటం, సచివాలయం మహిళ ప్లానింగ్ సెక్రటరీలను అసభ్య పదజాలాలతో మాట్లాడటం ఇతగాడు చేష్టలతో బెంబేలుత్తుతున్న పురప్రజలు, తన అహంతో క్రింద స్థాయి ఉద్యోగులను అరె ఓరె అనే దూషిస్తూ మాట్లాడుతూ ఆ విష నాగు విషం మున్సిపాలిటీ అంతా పాకకు ముందే అతగాడిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు

# రాష్ట్ర ప్రభుత్వం ఇసుక సమస్యను పరిష్కరించాలి




రేపల్లె **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** ఇసుక సమస్య పరిష్కరించాలి..ఉచిత ఇసుక హామీని వెంటనే అమలుచేయాలి... ఇసుక విషయంలో ప్రభుత్వం మాటలు గొప్ప చేతల్లో విఫలం... సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్లి రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇసుకసమస్య ఈరోజు జరుగుతున్నా ధర్నాలో భాగంగా రేపల్లె తాహసిల్దార్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించి తాహసిల్దార్ ఎం. శ్రీనివాసరావు గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇసుకలో దోపిడీ చేసిందని ప్రతిపక్షంలో ఉన్నపుడు విమర్శించినా కూటమిప్రభుత్వం ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. 100రోజులా పాలన పూర్తయిందని సభలు నిర్వహిస్తున్న ఈ ప్రభుత్వానికి రాష్ట్రంలో ఇసుక లేకపోవటం వల్ల ఉపాధి కోల్పోతున్న భవన నిర్మాణకార్మికులుబాధలు,మరియు



ఉచితఇసుక అని ప్రచారం చేస్తు వివిధ చార్జీలు పేరుతో వేలరూపాయలు ప్రజల దగ్గరా వసులు చేస్తున్నా ఇబ్బందులు కనపడకపోవడం శోచనీయమని విమర్శించారు.కొత్త ప్రభుత్వం మీద ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయని వెంటనే ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు.రేపల్లె లాంటి చోట్ల పేదలకు ఇసుక కొనుకోలేని పరిస్థితి దళారాలు గత వారం రోజులు నుంచి రాత్రిపూట యదేచ్ఛగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని, రెవిన్యూ,పోలీస్ అధికార యంత్రాంగంకి అక్రమంగా ఇసుక తరలిస్తున్నా వారిని అదుపు చేయకుండా చోద్యం చూడటం వల్ల కృష్ణానది ప్రక్కనే ఉన్నా రేపల్లెకు ట్రాక్టర్ ఇసుక 5000 నుంచి 6000 రూపాయలకు దళారులు అమ్ముకుంటున్నారని అన్నారు. ఒకపక్క నేషనల్ ట్రిబ్యునల్ సూచనల మేరకు ఇసుకన సరఫరా చేయలేక పోతున్నాం అంటున్న ప్రభుత్వ పెద్దలు అక్రమంగా రాత్రిపూట ఇసుకను తరలించే వారికి ప్రత్యేక అనుమతులు ఏమన్నా ఇచ్చి ఉంటే ఆ రకంగా పేదలకు కూడా ఉచిత ఇసుకను రేపల్లె లాంటి చోట్ల అందించాలనికోరుతున్నాము.ఇసుక సమస్య వల్ల నిర్మాణరంగంలో రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు ఉపాధకో ల్పోవడం, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఒక పక్కన నిత్యవసర వస్తువుల ధరలు పెద్ద ఎత్తున అడగటం వల్ల ప్రజలుకి ఉపాధి అవకాశాలు లేకపోవడంతో లక్షలాదిమంది ప్రజల జీవనం కష్టమవుతుందని అన్నారు,గత ప్రభుత్వంలో ఇసుక సమస్య వల్ల భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు నేటిప్రభుత్వ చర్యలు కూడా భవన నిర్మాణ కార్మికులుని రోడ్డున పడేవేసే విధానాలు పాటిస్తున్నాయని విమర్శించారు. మంత్రి కొల్లు.రవీంద్ర గారు మాట్లాడుతూ ఉచితంగా ఇసుకను అందిస్తాం అక్టోబర్ 15వ తేదీ నుండి అని రిచ్ లు ఉచిత ఇసుకను ప్రారంభిస్తామని, ఆలస్యానికి గతప్రభుత్వ అవినీతి, నేషనల్ ట్రిబ్యునల్ నిబంధనలే కారణం అన్నట్లు ప్రకటన చేసి ఉన్నారు,కానీ ఇసుక అందుబాటులో లేకపోవడం వల్ల రాష్ట్రంలో ప్రజల ఇబ్బందులు గుర్తించి నూతన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గారు ఇతర అనుబంధ పార్టీలా పెద్దలు తక్షణం చిత్తశుద్ధితో ఉచిత ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో సిపిఎం పార్టీ నేతలు వై.కిషోర్,కె.ఆశీర్వాదం,కే. గోపి,వి.మావో,కే.రమేష్,డి.అగస్టిన్,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుజి.ధర్మరాజు,నాయకులు చిట్టిబాబు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# తిలక్ నగర్ లో సింగరేణి నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన.....





పరశురాం, విటల్ నగర్ ఏరియాలో ఆర్ ఓ ప్లాంట్లను నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.....

రామగుండం **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :**రామగుండం కార్పోరేషన్ పరిధిలోని తిలక్ నగర్ లో సింగరేణి నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన తో పాటు పరశురాం, విటల్ నగర్ ఏరియాలో ఆర్ ఓ ప్లాంట్లను నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, సింగరేణి ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్ తో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ సుందరి కరణ లో భాగంగా చేపడుతున్న రోడ్డు వెడల్పులు. స్వయంగా ట్రాక్టర్ సహాయంతో మట్టిని చదును చేశారు. సింగరేణి నిధులతో రెండు ఆర్ ఓ ప్లాంట్లను ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ వీరితోపాటు ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్, మున్సిపల్ మేయర్ బంగి అనిల్ కుమార్ ఉన్నారు. సింగరేణి నిధులతో హనుమాన్ టెంపుల్, పరశురాం నగర్ లో 10 లక్షలతో 2000 వేల లీటర్లతో కూడిన ఆర్ ఓ ప్లాంట్ ప్రారంభోత్సవం. విటల్ నగర్ లో 10 లక్షలతో 2000 వేల లీటర్లతో కూడిన ఆరు ఓ ప్లాంట్ ప్రారంభోత్సవం.మొత్తం 20 లక్షల లతో ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం పాలన అందిస్తుందని, రామగుండం లో సింగరేణి, టి ఎస్ జెన్కొ సంయుక్త భాగస్వామ్యం తో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. మేడిపల్లి ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు లో 500 మెగావాట్ల హైడ్రాల్ ప్రాజెక్టు ఏర్పాటు కాబోతుందని, ప్రత్యేక నిధులతో రామగుండం ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి పూర్వ వైభవం తీసుకువస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఖజానా అంత గుల్ల చేసిన ఇబ్బంది పడకుండా, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీ లను ఒక్కక్కటిగా అమలు పరుస్తూ, ప్రజలకు అండగా ఉంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన గ్యారెంటీ ప్రకారం గా మహిళ సోదరి మణులకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పించడం జరిగింది. ప్రతి ఇంటికి ఉచితంగా 200 లోపు విద్యుత్ అందివ్వడం జరుగుతుంది. 500 లకే గ్యాస్ ఇవ్వడం జరుగుతుంది. 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగింది. ఇలా ఇచ్చిన ప్రతి హామీని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం , సిద్ధంగా ఉన్న విషయాన్ని మీరూ గమనించాల్సిన అవసరం ఉంది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.రైతులకు రుణమాఫీ జరగలేదు అని ఆందోళన చెందుతున్నా రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. మీరు ఎవ్వరూ ఆందోళన చెందకండి టెక్నికల్ సమస్య వలన, అదేవిధంగా కొన్ని బ్యాంక్ లో చిన్న చిన్న లోపల వలన రుణమాఫీ కాలేదు అలాంటి వారికి రుణమాఫీ చేయాలని ,నేను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి బాంక్ అధికారులకు ఆదేశాలు సైతం ఇవ్వడం జరిగింది. ఈ ప్రాంతం అభివృద్ధి కోసం రైతులకు, ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న అభివృద్ధి కోసం నా దగ్గరకు వచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో మీరు అందరు కలిసి కట్టుగా పని చేయాలని సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్, సంబంధిత అధికారులు, మేయర్ బంగి అనిల్ కుమార్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు , సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ ,వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

## సనాతన ధర్మ పరిరక్షణ కోసం. నామన వెంకట శివన్నారాయణ



బాపట్ల **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** బాపట్ల నియోజక వర్గం,బాపట్ల మండలం, కొండు బోట్లపాలెంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు బాపట్ల జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో సనాతన ధర్మ పరిరక్షణ కోసం నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విష్ణుమొలకల చంద్రమోహన్ , చిల్ల సత్యనారాయణ , గంటా నాగమల్లేశ్వరరావు, పడమటి ధర్మారావు, నామన శ్యామ్, రత్న కుమార్, జనసేన వీర మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# పైథాన్ ప్రోగ్రామింగ్

### –డేటా హ్యాండ్లింగ్ విజువలైజేషన్జి

### –నైపుణ్యాలను మెరుగుపరచుటకు




బాపట్ల **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** విద్యార్థుల ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను పెంపొందించేందుకు, బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలోని సెకండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్ నందు పైథాన్ ప్రోగ్రామింగ్ ఉపయోగించి డేటా హ్యాండ్లింగ్ మరియు విజువలైజేషన్ పై మూడు రోజుల వర్క్ షాప్ నిర్వహించబడుతుంది. ఈ వర్క్ షాప్ నిన్న ప్రారంభమైంది మరియు 90 మంది డిప్లొమా మూడవ సంవత్సరం కంప్యూటర్ ఇంజనీరింగ్ విద్యార్థులు హాజరవుతున్నారు. ఎంతో అనుభవం ఉన్న ప్రొఫెసర్ నాగళ్ల సుధాకర్ విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలను నేర్పిస్తున్నారు. ఈ వర్క్ షాప్ లో పాల్గొనే డిప్లొమా విద్యార్థులు కోడింగ్ సెషన్ల సమయంలో చాలా ఆసక్తిని కనబరుస్తున్నారు. అదనంగా, మరికొంత మంది సిబ్బంది ఏకకాలంలో హాజరవుతున్నారు. ఈ వర్క్ షాప్ రేపు సాయంత్రం తో ముగుస్తుందని తెలియజేయడమైనది.

## ఐ ఎన్ టి యు సి మాజీ ప్రధాన కార్యదర్శి మృతి

### అమరచింతలో నివాళులర్పించిన మండల నాయకులు



అమరచింత వనపర్తి జిల్లా **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** ఉమ్మడి పాలమూరు జిల్లా ఐఎన్టీయూసీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రమశక్తి అవార్డు గ్రహీత ఎస్ఆర్ ప్రేమయ్య అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం రాత్రి హైదరాబాదులో మృతి చెందారు. ఆయన అకాల మృతికి అమర చింత మునిసిపాలిటీ కేంద్రంలో గురువారం ఐ ఎన్ టి యు మండల అధ్యక్షులు ఎస్ దాసు ప్రచార కార్యదర్శులు దేవరాజు చిరంజీవి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకుడిగా ఎస్సార్ ప్రేమ అయ్యే చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి మండల నాయకులు సవరన్న తౌపిక్ సోమ్లా నాయక్ హనుమంతు నాయక్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బంజారా బజరంగీ భేరి ఆధ్వర్యంలో రేచర్ల గ్రామంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణను ప్రారంభించడం జరిగింది



చింతలపూడి **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ఈ సందర్భంగా జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ మాట్లాడుతూ స్వయం ఉపాధి రంగాల్లో మహిళలకు కుట్టు మిషన్ లో శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళా సాధికారతను సాధించాలనే లక్ష్యంతోనే ఈ కార్యక్రమాన్ని అన్ని లంబాడీ తండాల్లో దశలవారీగా నిర్వహిస్తున్నామని అన్నారు. మండల నాయకులు బి.శివ నాయక్ మాట్లాడుతూ మహిళలు ఎవరిపై ఆధారపడకుండా, ఎవరి దగ్గర చెయ్యి చాచకుండా ఆర్థికంగా బలపడటానికి స్వయం ఉపాధి రంగం ఎంతో వెన్నుదన్నుగా ఉపయోగపడుతుందని అన్నారు. వేణు నాయక్, చందా నాయక్,లకావత్ శివ,మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ నాయకులు మూడు నాగేంద్ర బాబు, కనుసోత్ వెంకన్న బాబు, హేలావత్ జగదీష్, బాణావత్ లీలాసాయి, హేలావత్ కృష్ణకుమారి, ధరావత్ పద్మ మొదలగు వారు పాలుగొన్నారు

## మత్స్యకారులు యానాదుల జీవనోపాధి కోసం ప్రత్యేక చర్యలు



రేపల్లె **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** నిజాంపట్నం మండలం కల్లిపాలెం పాలెం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మత్స్య శాఖ ఎడి సైదా నాయక్ తెలియజేశారు శుక్రవారం నిజాంపట్నం మండలం కల్లపాలెంలో యానాదులు మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాక్స్ యాక్ట్ ప్రకారం కాలువలో, చెరువులో నదుల్లో వేట చేసే యానాది మరియు మత్స్యకారులకు ప్రభుత్వం ఆదుకొని చాపల వ్యాపరం చేసుకోవడానికి ద్విచక్ర వాహనాలు వలలు అందించడానికి సంఘాలుగా ఏర్పాటు చేసి తర్వాత ప్రభుత్వం ద్వారా వచ్చేటటువంటి రాయితీలు యానాదులు మత్స్యకారుల జీవన ఉపాధి మెరుగుపరుచుకోవడం కోసం ఈ సంఘాలు ఏర్పాటు చేయటం ఉద్దేశం. యానాదులు మత్స్యకారులు జీవనంగా ఆర్థికంగా బలపడి మెరుగుపడాలి అందుకనే ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి సైదా నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు...

# విజ్ఞాన్స్‌లో ప్రారంభమైన వరల్డ్ మెంటల్ హెల్త్ డే ఉత్సవాలు.

పొన్నూరు (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : మానసిక ఆరోగ్యం అనేది ఒక నిరంతర ప్రక్రియని, దీనిపై మనం ప్రతి రోజూ శ్రద్ధ తీసుకోవాల్సిందేనని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఫ్యాకల్టీ ఆఫ్ సైకాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియల్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్, ఏఎఫ్‌డీ, ఐక్యూఏసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 5 రోజుల పాటు నిర్వహించనున్న వరల్డ్ మెంటల్ హెల్త్ డే ఉత్సవాలను శుక్రవారం వర్సిటీలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 5 రోజుల పాటు నిర్వహించబోయే కార్యక్రమాలకు సంబంధించిన బ్రౌచర్‌ను వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు ఆవిష్కరించారు. ముందుగా విద్యార్థులందరూ యూనివర్సిటీ ప్రాంగణంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ మాట్లాడుతూ " థాట్ ఫెస్ట్ ఇట్స్ టైమ్ టు టాక్ అబౌట్ మెంటల్ హెల్త్" అనే కార్యక్రమాన్ని " ఇట్ ఈస్ టైమ్ టు ప్రయారిటైజ్ మెంటల్ హెల్త్ ఇన్ ద వర్క్ ప్లేస్" అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మానసిక ఆరోగ్యం మన భావోద్వేగాలు, ఆలోచనలు, ప్రవర్తనలపై ప్రభావం చూపుతుందన్నారు. మానసిక ఆరోగ్యం మనకు సంతోషం, ఒత్తిడి వంటి అనుభవాలను ఎదుర్కొనే విధానాన్ని, అలాగే ఇతరులతో మన సంబంధాలను ఎలా నిర్వహిస్తామో తెలియజేస్తుందన్నారు. మనలో ఉండే ఆత్మవిశ్వాసం మానసిక ఆరోగ్యానికి పునాదని, ఇది మనకు సమస్యలను ఎదుర్కొనే ధైర్యాన్ని ఇస్తుందన్నారు. మనకు అనుభూతులు ఎలా ఉంటాయో, వాటిని ఎలా వ్యక్తీకరిస్తామో మన మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుందన్నారు. జీవితంలో ఒత్తిడి




అనేది సాధారణం, కాని దానిని ఎలా నియంత్రించాలో నేర్చుకోవడం ముఖ్యమన్నారు. ఏ పని అయినా ధైర్యంగా చేయడం, సమస్యలను పరిష్కరించడం ఒక మంచి లక్షణమన్నారు. మానసిక ఆరోగ్యానికి హాని కలిగించే అంశాలలో అవగాహన లేకపోవడం, మానసిక సమస్యలు ఉన్నా వాటిని గుర్తించకపోవడం, ఒంటరితనం, సమాజంలో ఉన్న సహాయాన్ని వాడుకోకపోవడం, ఒంటరిగా బాధపడడం, అనారోగ్యకర జీవనశైలి, ఆహారం, నిద్ర, వ్యాయామం లాంటివి సరిగా పాటించకపోవడమే ముఖ్య కారణమన్నారు. వీటికి పరిష్కారంగా మానసిక సమస్యలు ఎదురయ్యినప్పుడు స్నేహితులు లేదా కుటుంబ సభ్యులతో మాట్లాడడం లేదా నిపుణుల సలహా తీసుకోవడం ముఖ్యమన్నారు. నిత్య వ్యాయామంతో శారీరక ఆరోగ్యం కాపాడుకోవడం ద్వారా మనసుకు కూడా ప్రశాంతత లభిస్తుందన్నారు. ధ్యానం, యోగా ఇవి మనం ప్రశాంతంగా ఉండేందుకు, ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఎంతో సహాయపడతాయన్నారు. అనంతరం విద్యార్థులతో ఒత్తిడిని, సమస్యలను ఎలా



అధిగమించాలో చూపిస్తూ పలు కార్యక్రమలను నిర్వహించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ బోర్ మంజూరు

ఆమదాలవలస మండలం (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : దూసి గ్రామపంచాయతీలో జమాన త్రినాధ రావు అనే రైతుకు వాల్టా చట్టం నిబంధనలకు విరుద్ధంగా బోర్వెల్ మంజూరు చేసిన రెవెన్యూ సిబ్బంది ఆ బోర్వెల్ కొరకు ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వారు కేటగిరి -2 కరెంట్ మీటర్ మంజూరు చేశారు, గతంలో రైతు పెట్టుకున్న దరఖాస్తు మేరకు గ్రామంలో వీఆర్వో విచారణ చేసి వాల్టా చట్టం నిబంధన ప్రకారం ఒక బోర్వెల్ కు మరొక బోర్వెల్లకు మధ్య దూరం 250 మీటర్లు ఉండాలని మీరు అర్జీ పెట్టుకున్న బోర్వెల్ పాయింట్ కు పక్కన ఉన్న రైతు యొక్క బోర్వెల్ పాయింట్ కు మధ్య కేవలం 90 మీటర్ల దూరం ఉందని మీకు బోర్వెల్ మంజూరు చేయలేమని తెలిపి ఉన్నారు. కానీ ప్రస్తుతము ఏవో వత్తిడులకు లోబడి రెవెన్యూ అధికారులు అందరూ కలిసి మూకుమ్మడిగా బోర్వెల్ పత్రం ఫారం-3 ని మంజూరు చేశారు, సంబందిత జిల్లా, మండల అధికారులు తక్షణమే చర్య తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేసిన బోర్ ని రద్దు చేస్తారని గ్రామస్తులు కోరుతున్నారు,

## పామాయిల్ వేసిన ఐదు రోజులలో రైతులు ఖాతాల్లో నగదు జమా చేయాలి రైతు సంఘం నాయకులు చాట్రాది ప్రసాద్



జీలుగుమిల్లి (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పామాయిల్ కాటా వేసిన ఐదు రోజులలో రైతులు ఖాతాల్లో నగదు జమా చేయాలని పామాయిల్ రైతు సంఘం నాయకులు చాట్రాతి ప్రసాద్ కోరారు. శుక్రవారం జీలుగుమిల్లిలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామాయిల్ ధరణు ఏ నెల ధర ఆనెల తెలంగాణ (ఆయిల్ పెడ్ ) వారిలాగానే నిర్ణయించాలన్నారు. తెలంగాణ తో సమానంగా ఆంధ్ర పామాయిల్ రైతులకు ధర ఇప్పించాలన్నారు. పొలం నుండి కాటా వరకు ఐదు కిలోమీటర్లు దాటితే విధిగా రవాణా చార్జీలు ఇప్పించాలన్నారు. ఎట్ టు బ్యాక్-గెట్ టు బ్యాక్ విధానంపై రైతులకు పూర్తి సమాచారం ఎప్పటికప్పుడు అందించాలన్నారు. ప్రతి విషయాన్ని రైతులకు మెసేజ్ రూపంలో తెలియచేయాలన్నారు. పామాయిల్ కనీస మద్దతు ధర టన్నుకు రూ.18,500/- ఇవ్వా లన్నారు. తెలంగాణలో ధర పెరిగిన తగ్గిన రైతు నుండి తీసుకోవడం గాని పెంచడం గాని చేయరు, ధర స్థిరంగానే ఉంటుంది, ఆంధ్రాలో కూడా ఈ విధానం పాటించాలన్నారు. అపడవిట్లో పేర్కొన్న నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలన్నారు. అనారోగ్యం పాలైన పామాయిల్ రైతును ఆదుకునేందుకు ఆలోచన చేయాలన్నారు. పామాయిల్ రైతులకు, ఆరోగ్య బీమా, జీవిత బీమా అమలు చేయాలన్నారు.

## ఏపీలో మద్యం దుకాణాలకు 3 రోజుల్లో 3 వేల దరఖాస్తులు

### మొత్తం రాష్ట్రంలో 3,396 మద్యం దుకాణాలు, 12 స్మార్ట్ స్టోర్స్

రేపల్లె (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : అక్టోబర్ 9వ తేదీ వరకు మాత్రమే మద్యం దుకాణాలకు దరఖాస్తు స్వీకరణ జరుగు తుందని రేపల్లె ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ దివాకర్ తెలియజేశారు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఏపీలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం ఇప్పటి వరకు మూడు వేలకు పైగా దరఖాస్తులు అందాయి అని తెలియజేశారు నోటిఫికేషన్ జారీ చేసిన తొలి రోజు 200 రాగా, గత రెండు రోజుల్లో 2,800కు పైగా వచ్చాయి. ఇప్పటి వరకు రుసుముల రూపంలో రూ.60 కోట్లు సమకూరాయి.అని ఉన్నతాధికారుల నివేదిక ద్వారా తెలిసిందని ఆయన తెలియజేశారు దరఖాస్తు చేసుకోవాలనుకున్నవారు త్వరితగతిన దరఖాస్తు చేసుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల, బాపట్ల

### తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశం



బాపట్ల (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలలో సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగం లో నేడు అనగా 04-10-2024 తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల మధ్య సమన్వయం మెరుగుపరచడం కోసం, తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విభాగాధిపతి ప్రొ. వి.చక్రధర్, ఉపాధ్యాయులు, మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రగతిని, వారి క్రమశిక్షణను, మరియు వ్యక్తిత్వ వికాసాన్ని పర్యవేక్షించడానికి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పరస్పర చర్చలు జరిపారు. ముఖ్యంగా, ప్రతి విద్యార్థి యొక్క బలాలు మరియు బలహీనతలను గుర్తించి, వాటిని మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించారు. విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం మరియు వారి అగ్రగామి భవిష్యత్తుకు సరైన మార్గదర్శకత్వం ఇవ్వడం ప్రధాన లక్ష్యంగా ఉంచారు. తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సహకారంతోనే విద్యార్థుల పూర్తి స్థాయి వికాసం సాధ్యమవుతుందని నొక్కి చెప్పారు. అంతకుమించి, విద్యా రంగంలో కొత్త మార్గదర్శకాల గురించి మరియు విద్యార్థుల ప్రగతికి సంబంధించి పలు అంశాలపై వివరమైన చర్చలు జరిగాయి. ఈ కార్యక్రమం విజయవంతం గా జరుగుటకు వచ్చిన తల్లి తండ్రులకు విభాగాధిపతి ప్రొ. వి.చక్రధర్ కృతజ్ఞతలు తెలియ చేసారు.

## పేటేరు గ్రామ సెక్రటరీగా దాసరి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరణ

రేపల్లె (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : మండలంలోని పేటేరు గ్రామపంచాయతీకి బదిలీపై వచ్చిన దాసరి శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. పేటేరు గ్రామ పంచాయతీలో సెక్రటరీగా (గ్రామ కార్యదర్శి) బాధ్యత లు స్వీకరించిన దాసరి.శ్రీనివాసరావు ,పేటేరు టి.డి.పి నాయకులు పుసులూరి.కోటేశ్వరరావు రేపల్లె మండలం తెలుగుదేశం పార్టీ యస్.సి.సెల్ ప్రధాన కార్యదర్శి,గొలి రామేశ్వరరావు గారు,డి.వి.యస్.ర్ శాస్త్రి గారు, డొక్కు.శీనుగారు, ఆరేపల్లి. నాగరాజు, ఆరేపల్లి వీరబాబు, కంచర్ల కిషోర్ మరియు తెలుగుదేశ కార్యకర్తలు హృదయపూర్వకంగా స్వాగతించారు. ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి ప్రజల సమస్యలను నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో పనిచేయడం జరుగుతుందని శ్రీనివాసరావు తెలియజేశారు

## ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసుకు శుభాకాంక్షలు తెలిపిన టి.నరసాపురం మండల టిడిపి నాయకులు



టి నరసాపురం (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం టిడిపి నాయకులు ఏపీ షెడ్యూల్ తెగల సహకార సంస్థ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులును మర్యాదపూర్వం కలిసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో టి. నరసాపురం మండలం నాయకులు చైర్మన్ కేటాయించిన ఛాంబర్ లో కలిసి శుభాకాంక్షలు సాలు వాళ్ళతో సన్మానించారు. పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నల్లారి చలపతిరావు, మండల అధ్యక్షులు పిన్నమనేని మధు, తెలుగు యువత సెక్రటరీ చంట అనిల్ బాబి, మాజీ గ్రంథాలయ చైర్మన్ జయవరపు శ్రీరామ్ మూర్తి, మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు బొంతూ సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోలీస్ కమిషనరేట్ పరిధిలో డ్రైవర్స్ గా విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి శిక్షణ,అవగాహన కార్యక్రమం....

చిన్న నిర్లక్ష్యపు డ్రైవింగ్ కుటుంబ భవిష్యత్తు ను రోడ్డు పాలు చేస్తుంది.....

అతి వేగం ప్రమాదానికి ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ డ్రైవింగ్ చేయాలి.....

-పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్.....






రామగుండం (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో, అధికారుల వద్ద డ్రైవింగ్ విధులు, జనరల్ డ్యూటీ, బీడీ టీమ్, పిఎస్ఓ విధులు నిర్వహిస్తున్న 200 మంది సిబ్బందికి బెల్లంపల్లి పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో డ్రైవర్స్ కి శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం కి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా వచ్చి డ్రైవర్స్ కి పలు సూచనలు, సలహాలు, జాగ్రత్తలు తెలపడం జరిగింది, డ్రైవర్స్ కి ప్రశంస పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.ఆరోగ్యం పై వ్యక్తిగత శ్రద వహించాలి వాకింగ్, యోగ వంటివి చేయాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు సమయం దొరికినప్పుడు కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, పిల్లలను బాగా చదివించాలని ,చాలా మంది పోలీస్ అధికారుల, సిబ్బంది పిల్లలు ఉన్నత స్థాయిలో అధికారులాగా ఉన్నారు మీ పిల్లలను కూడా బాగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండేలా దిశనిర్దేశం చేయాలన్నారు. డ్రైవర్ లు విశ్రాంతి సమయంలో విశ్రాంతి తీసుకోకుండా అనవసరంగా సమయం వృధా చేసుకొని వాహనం నడుపు సమయం లో ఇబ్బందిగా వాహనం నడపకూడదు. డ్రైవర్స్ వాహనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచి కండిషన్లో ఉంచుకోవాలని వాహన డ్రైవర్లకు ఆదేశించినారు. పోలీసు అధికారుల ఆధీనంలో ఉన్న వాహనాలను సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, సొంత వాహనంలా మంచి కండిషన్లో ఉంచి ఎప్పటికప్పుడు సర్వీసింగ్, ఇంజన్ ఆయిల్, టైర్ల నిర్వహణ చూడాలన్నారు. ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుంది అన్నారు. కాబట్టి ఒక చిన్న నిర్లక్ష్యపు కారణం వలన ప్రమాదం సంభవించి వారి కుటుంబ భవిష్యత్తు రోడ్డు పాలవడం జరుగుతుందన్నారు. వాహనంలో కూర్చొని ప్రయాణించునపుడు అలర్టుగా వుండి, పరిసరములు నిశితముగా గమనిస్తూ ముందుకు వెళ్ళవలెను. ఏలాంటి ఆనందమైన విషయం ఐనా, సంతోకరమైన విషయం ఐనా, బాధ కరమైన లేదా ఎలాంటి సమస్య ఉన్న వాహనం ఎక్కేవరకే ఉంచాలి. ఒక్కసారి డ్రైవింగ్ సీట్ లో కూర్చున్నాక పూర్తి స్థాయిలో ద్రుష్టి డ్రైవింగ్ పైనే ఉండాలి, లేకపోతే ఏదో ఆలోచనలో ఉండి వాహనం ప్రమాదానికి గురై అవకాశం ఎక్కువ. వాహనం నడిపేసమయంలో సెల్ ఫోన్ లో మాట్లాడటం, ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించటం చేయరాదు.వాహనం ని ఇష్టనుసారంగా ఆపి, నిర్లక్ష్యంగా కూర్చొని పరిస్థితులు, పరిసరాలు గమనించకుండా,సెల్ ఫోన్ చూడటం లో కాని, పేపర్ చదవడం లో గాని నిమగ్నం కాకూడదు. సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలి అదే విధంగా అధికారులకు కూడా తప్పనిసరిగా పెట్టుకునే విధంగా చెప్పాలి. అందరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి. ప్రజలకు పోలీసులు ఆదర్శంగా ఉండాలి. ట్రాఫిక్ రూల్స్ పాటించకుండ పోలీస్ ప్రతిష్ట కి భంగం కలిగే విధంగా ప్రవర్తిస్తే శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అన్నారు . ఏదైనా ఆరోగ్య,కుటుంబ సమస్యలు ఉన్నప్పుడు అధికారులకు తెలియ చేయాలి, మీ స్థానంలో వేరొక డ్రైవర్ ని పంపడం జరుగుతుంది. చెప్పకుండా డ్రైవింగ్ కష్టపడుతూ చేయడం వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ఏఆర్ ఏసీపీ సుందర్ రావు , బెల్లంపల్లి 1 టౌన్ ఇన్స్పెక్టర్ దేవయ్య, ఆర్ఐ ఎం.టి.ఓ సంపత్,ఆర్ఐ వామన మూర్తి, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధితుడుకి దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవా సమితి చేయూత

### 20వెయ్యిల రూపాయల ఆర్థిక సాయం అందజేత



రామడుగు(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెధిర గ్రామంలోని నిరుపేద కుటుంబనికి చెందిన సామల రాజు కొన్ని రోజుల క్రితం దుబాయ్ కి వెళ్లి తన కుటుంబన్ని పోషిస్తున్నాడు, నెల రోజుల క్రితం ఇంటికి వచ్చి సుల్తాన్బాద్ దగ్గర రోడ్డు ప్రమాదంలో జరిగిన బైక్ ఆక్సిడెంట్ లో మృతి చెందాడు.తనికి ముగ్గురు చిన్న పిల్లలు, భార్య, తల్లి తండ్రి వృద్ధాప్యంలో ఉన్నారు. కడు బీద కుటుంబమైన వీరికి దుబాయ్ ఎల్లాల శ్రీను అన్న సేవాసమితి సీనియర్ సభ్యుడైన కొండపత్రి నరేష్ బావమరిది నరేష్ వెంటనే దుబాయ్ ఎల్లాల శీనన్నా సేవా సమితి అధ్యక్షులు రవి డేవిడ్,ఉపాధ్యక్షుడు బొమ్మిడి బాలు కి జరిగిన విషయం చెప్పడతో వెంటనే స్పందించి జగిత్యాల జిల్లా సామజిక సేవకులు ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి కి చెప్పి గ్రూప్ సభ్యులతో మాట్లాడి సేవా సమితి ద్వారా 20వెయ్యిల రూపాయల సహాయాన్నివారి కుటుంబనికి అందించారు.ఈ కార్యక్రమం లో దుబాయ్ ఎల్లాల శ్రీనన్న సేవాసమితి మాజీ అధ్యక్షులు రవి ఉట్నూరి,వ్యవస్థాపకులు మాజీ సర్పంచ్ నేరువట్ల బాబు స్వామి, సేవాసమితి ప్రధాన కార్యదర్శి చిలుముల రమేష్ కన్నం బుచ్చయ్య పాల్గొన్నారు.

## మత్స్యకారులు యానాదుల జీవనోపాధి కోసం ప్రత్యేక చర్యలు



రేపల్లె (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : నిజాంపట్నం మండలం కళ్లిపాలెం పాలెం గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మత్స్య శాఖ ఎడి సైదా నాయక్ తెలియజేశారు శుక్రవారం నిజాంపట్నం మండలం కళ్లపాలెంలో యానాదులు మత్స్యకారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాక్స్ యాక్ట్ ప్రకారం కాలువలో, చెరువులో నదుల్లో వేట చేసే యానాది మరియు మత్స్యకారులకు ప్రభుత్వం ఆదుకొని చాపల వ్యాపరం చేసుకోవడానికి ద్విచక్ర వాహనాలు వలలు అందించడానికి సంఘాలుగా ఏర్పాటు చేసి తర్వాత ప్రభుత్వం ద్వారా వచ్చేటటువంటి రాయితీలు యానాదులు మత్స్యకారుల జీవన ఉపాధి మెరుగుపరుచుకోవడం కోసం ఈ సంఘాలు ఏర్పాటు చేయటం ఉద్దేశం. యానాదులు మత్స్యకారులు జీవనంగా ఆర్థికంగా బలపడి మెరుగుపడాలి అందుకనే ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి సైదా నాయక్ మరియు తదితరులు పాల్గొన్నారు...

## బొగ్గు గని విశ్రాంత కార్మికుల పెన్షన్ చెల్లింపు లో జరుగుతున్న ఆలస్యం.....

### దన్ బాద్ లో ఉన్న ఎస్ బి ఐ బ్యాంక్ సిఎంపిఎఫ్ సెల్ అధికారులతో మాట్లాడిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి వేణు మాధవ్....



రామగుండం (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :.దేశంలో ఉన్న బొగ్గు గని విశ్రాంత కార్మికుల కు ప్రతినెల మొదటి తేదీన పెన్షన్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో జమ అవుతుందని, కానీ ఈ నెల నాలగవ తారీఖు వచ్చినా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో జమ కాకపోవడం తో విశ్రాంత కార్మికులు ఆందోళన చెందుతున్నారని, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి కి చెందిన చాలా మంది విశ్రాంత కార్మికులు మా దృష్టి కి తీసుకురావడం తో వ్యక్తిగతంగా నేను ధన్ బాద్ లోని సీఎంపిఎఫ్ ఎస్ బి.ఐ పెన్షన్ సెల్ అధికారులను పోన్ ద్వారా సంప్రదించగా, వారు యూబిఐ కి చెందిన పది వేల మంది పెన్షనర్స్ ల ఫైల్ సాంకేతిక కారణాల వల్ల జమ కాలేదని, అందులో కొంత మందికి జమ కావడం జరిగిందని. మిగతా వారికి ఖాతాలో జమ చేసేందుకు, సాంకేతిక సమస్య అధిగమించేందుకు కృషి చేస్తున్నామని.అతి త్వరలో పెన్షన్ జమ అవుతుందని ఫోన్ లో తెలిపినారని ఆయన అన్నారు. కనుక పెన్షనర్స్ ఆందోళన పడకండని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గాయత్రీ దేవి అలంకరణలో శ్రీ చౌడేశ్వరి దేవి



నార్పల (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : మండల కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఆలయ అర్చకులు వేల్పుల శ్రీరాములు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తూ, భక్తాదులకు తీర్థ ప్రసాదములు అందిస్తున్నారు. శుక్రవారం రోజు చౌడేశ్వరి దేవిని గాయత్రీ మాతగా అలంకరణ చేసి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా నార్పల గ్రామ నివాసులు పెద్దిరెడ్డి, అనసూయమ్మ దంపతులు చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తాదులు, ముఖ్యంగా మహిళలు శ్రీ చౌడేశ్వరి దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు.



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామంటూ రాష్ట్రవ్యాప్తంగా ఒక జర్నలిస్టు యూనియన్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టీడబ్ల్యూజేఎఫ్ తీవ్రంగా ఖండించింది.



కుత్బుల్లాపూర్ **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** కుత్బుల్లాపూర్ తప్పుడు ప్రచారం చేస్తున్న ఓ జర్నలిస్ట్ యూనియన్ టి డబ్ల్యూ జె ఎఫ్ యూనియన్ ఖండిస్తుంది జర్నలిస్టులను మభ్యపెట్టి పక్కదారి పట్టించేందుకు ఆ యూనియన్ చేస్తున్న చర్యలను ఫెడరేషన్ నాయకులు వ్యతిరేకించారు. యూనియన్ చేస్తున్న అనధికారిక కార్యకలాపాలకు మీడియా అకాడమి ఛైర్మన్ మద్దతు ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. శుక్రవారం సూరారం లోని అంబేద్కర్ భవన్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశంలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడ సోమయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, కార్యదర్శులు ఎస్ కె సలీమా, తన్నీరు శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ,గత కొద్ది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఇండ్ల స్థలాల దరఖాస్తుల పేరుతో జర్నలిస్టులను అయోమానికి గురి చేస్తున్నారని, యూనియన్ పేరుతో దరఖాస్తులు తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు. జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్న ఆలోచన, చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సమాచార శాఖ ద్వార ప్రక్రియ చేపట్టాలని, లేదంటే అధికారులు,జర్నలిస్టు యూనియన్ల ప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులతో కమిటీ వేయాలని ఆయన డిమాండ్ చేశారు. మీడియా అకాడమి చేయాల్సిన బాధ్యతలను పక్కన పెట్టి అన్ని పనులు తానే చేస్తామనడం, అందుకు ముఖ్యమంత్రి, మంత్రులు జర్నలిస్టులకు సంబంధించిన అన్ని విషయాలు ఛైర్మన్ కు అప్పగించడం సరైంది కాదని అన్నారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో గానీ,మీడియా అకాడమీ నిర్వహణలో గానీ గత ప్రభుత్వంలో జరిగిన తప్పులే ఈ ప్రభుత్వంలో జరగకూడదని, అలా జరిగితే జర్నలిస్టుల ఆగ్రహాన్ని చవి చూడాల్సి వస్తుందని మామిడి సోమయ్య హెచ్చరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు,హైదరాబాద్ లో ఇప్పటికే ఉన్న జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలను పరిగణలోకి తీసుకోవాలని,సొసైటీలలో లేని అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రభుత్వం రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల విషయంలో ఒక యూనియన్ చేస్తున్న హడావిడి,తప్పుడు ప్రచారాలతో జర్నలిస్టులు ఆందోళ చెందవద్దని ఆయన కోరారు. గత తొమ్మిదిన్నరేండ్లు టీఆర్ఎస్, బీఆర్ ఎస్ చేసిన మోసాన్ని చవి చూసిన జర్నలిస్టులు ఇక ఎవరు మోసం చేసినా భరించే పరిస్థితిలో లేరని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనె జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని మామిడి సోమయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడు గడ్డమీది అశోక్, కార్యదర్శి పి.శంకర్, సీనియర్ జర్నలిస్టులు జగదీశ్వర్, శివపార్వతి పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

-రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

-అణగారిన ప్రజలను ఇబ్బందులకు గురిచేసే వీడీసీలపై కఠిన చర్యలు

-జిల్లా కలెక్టర్, సీ.పీల పనితీరు భేష్ : చైర్మన్ కితాబు



నిజామాబాద్, జిల్లా **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శుక్రవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లోని సమావేశ మందిరంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ల ఆధ్వర్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి, సంక్షేమ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులతో అట్రాసిటీ కేసులలో పురోగతి, ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ, జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను నెల రోజుల్లో పరిష్కరించాలని, అవసరమైతే స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసుకుని నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని సూచించారు. నిజామాబాద్ జిల్లాలోని పలు ప్రాంతాలలో గడిచిన మూడు,నాలుగు దశాబ్దాల కాలంగా గ్రామాభివృద్ధి కమిటీలు ఆధిపత్యం కొనసాగిస్తున్నాయని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం వీడీసీలు కృషి చేయాలని, ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేసే గ్రామాభివృద్ధి కమిటీలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, సీ.పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని హితవు పలికారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రతీ నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే, ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. కాగా, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ చక్కగా పని చేస్తున్నారని జిల్లా ప్రజలలో మంచి పేరు వినిపిస్తోందని ఈ సందర్భంగా చైర్మన్ వారిని అభినందించారు. అట్రాసిటీ కేసులకు సంబంధించి 41 సీఆర్పీసీ కింద పోలీస్ స్టేషన్లకు పిలిపించుకుని స్టేషన్ బెయిల్ ఇస్తుండడం వల్ల అట్రాసిటీ చట్టం నీరుగారిపోయే ప్రమాదం నెలకొందని చైర్మన్ అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ఇప్పటికే ముఖ్యమంత్రితో చేర్చామని, ఈ నెలాఖరులో ఢిల్లీకి వెళ్లి కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిని, న్యాయశాఖ మంత్రిని కలిసి విన్నవించనున్నామని వెల్లడించారు. ఈ సమీక్షలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, రేణిగుంట ప్రవీణ్, నీలాదేవి, జిల్లా శంకర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఎస్సీడీఓ బి.నిర్మల, వివిధ శాఖల అధికారులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నరు.

## అట్ట హసంగా బూచేపల్లి ప్రమాణస్వీకారం

-భారీగా హాజరైన రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి వైసీపీ శ్రేణులు

- దద్దాల ఆధ్వర్యంలో వేలాదిమంది కనిగిరి కార్యకర్తలు హాజరు

-ఎన్నికలను తలపించిన ప్రమాణస్వీకారమహోత్సవం



కనిగిరి **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** కనివిని వేరుగని రీతిలో అతిరథ మహారథుల సమక్షంలో వేలాదిమంది వైసీపీ కార్యకర్తల నడుమ ప్రకాశం జిల్లా వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా దర్శి శ్యాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఒంగోలులోని వైసీపీ పార్టీ కార్యాలయంలో శుక్రవారం అట్టహసంగా ప్రమాణస్వీకారం చేశారు.బూచేపల్లి ప్రమాణస్వీకార మహోత్సమ్ సందర్భంగా ఒంగోలు పట్టణము హోర్డింగ్ లతో నిండి పోయింది. జిల్లా నలుమూలలనుండే కాకుండ రాష్ట్ర స్థాయి ముఖ్య నేతలు ఈ కార్యక్రమానికి హాజరు కావడంతో ఎన్నికలు తలపించే విధంగా కనపడింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ చైర్మన్ బూచే పల్లి వెంకాయమ్మ, యర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే టి. చంద్రశేఖర్ మాజీ మంత్రులు పేర్ని నాని, ఆదిమూలపు సురేష్, మేరుగు నాగార్జున, ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ జూపూడి ప్రభాకర్ రావు తోపాటు జిల్లాలోని నియోజకవర్గాల ఇంచార్జిలు, జడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలు, సర్పంచ్ లు, కార్పొరేషన్ వార్డు సభ్యులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### ....దద్దాల ఆధ్వర్యంలో వేలాదిగా తరలి వెళ్లిన కార్యకర్తలు



బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వైసీపీ జిల్లా అధ్యక్షులుగా శుక్రవారం ప్రమాణస్వీకారం చేయు సందర్భంగా కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి డాక్టర్ దద్దాల నారాయణ ఆధ్వర్యంలో గ్రామ స్థాయినుండి వేలాదిమంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ బూచే పల్లి శివన్న ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం అవుతుందని తెలిపారు. బూచేపల్లికి హృదయ పూర్వకస్వాగతం చెబుతూ దద్దాల ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గంలోనే కాకుండ ఒంగోలు లో కూడా హోర్డింగ్ లు ఏర్పాటు చేశారు

## ప్రయివేట్ మినరల్ ప్లాంటు కు కుళాయి నీరు చౌర్యం.

పట్టించుకోని అధికారులు.



మొగల్తూరు,**(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** కేపీ పాలెం బహుత్తర మంచినీటి ప్రాజెక్టు నుండి శివారు ప్రాంతాల ప్రజలకు చేరవేసే మంచినీటి పైప్లాన్ నుండి ప్రయివేట్ మినరల్ ప్లాంట్ యాజమాన్యం అక్రమంగా నీటిని లిఫ్ట్ చేసుకుని టిన్ను వాటర్ రూ.20కి అమ్ముతున్నారు. తీర గ్రామం అయిన పేరుపాలెం సౌత్ పంచాయతీ నాలుగు రోడ్డు సెంటర్లో గ్రామ సచివాలయానికి కూతవేటు దూరంలోనే మంచినీటి అక్రమ చౌర్యం చేసి మినరల్ ప్లాంట్ యాజమాన్యం శుద్ధి చేసిన నీటిని అమ్ముతున్నా అధికారులు చూసి చూడనట్టు వదిలేస్తున్నారు. తాగునీరు అందించాల్సిన మైన్ పైప్ లైన్ నుండి ప్రయివేట్ మినరల్ ప్లాంట్ యాజమాన్యం సుమారు 2 అంగుళాలు పైప్లు అమర్చి నిత్యం వేలాది లీటర్ల నీరు అక్రమ చౌర్యానికి పాల్పడుతోందని ఫలితంగా గ్రామంలో శివారు ప్రాంతాలకు కుళాయి ద్వారా గుక్కెడు నీరు అందకపోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి శుద్ధి జలాలను అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చించి తాగునీటిని ప్రతీ నివాసానికి అందించాలనే సంకల్పం ఇలా అక్రమ చౌర్యం ద్వారా ప్రభుత్వ ఆశయం నెరవేరడం లేదు. దీనిపై సంబదింత అధికారులు కు ఎన్ని సార్లు





మొరపెట్టినా పట్టించుకోవడం లేదని అధి కారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారని పలువురు బహిరంగంగానే గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వం సరఫరా చేసే కుళాయినీరు అక్రమ చౌర్యం కాకుండా చూసి ప్రతీ శివారు గృహనికి తాగునీరు అందేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. దీనిపై ఆర్డబ్ల్యుస్ ఏఈ మోహన్ ను వివరణ కోరగా సమస్యను క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటానని వివరించారు.

## దివ్యాంగుల ఉపకరణాలను పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

అక్టోబర్ 7వ తేదీన జగ్గంపేట పాత పోలీస్ స్టేషన్ వద్ద ఉదయం 9 గంటల నుంచి పంపిణీ



కాకినాడ జిల్లా, జగ్గంపేట, **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆ లిమ్కో సంస్థ సహకారంతో విభిన్నప్రతిభావంతులు(దివ్యాంగులు) ఉపకరణాలు అందించేందుకు చార్జిబుల్ ట్రై సైకిల్లు, ట్రై సైకిల్లు, వీల్ చైర్లు, వినికిడి యంత్రాలు, కృత్రిమ కాళ్లు వంటి ఉపకరణాలు జగ్గంపేట చేరుకోవడం జరిగింది. శుక్రవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఈ ఉపకారణాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాలు నిబద్ధతతో పనిచేస్తుంది అనడానికి నిదర్శనం ఈరోజు దివ్యాంగులను ఆదుకునేందుకు శిబిరం ఏర్పాటు చేసి వారికి కావలసిన పనిముట్లు గుర్తించి 350 మందికి 550 ఉపకరణాలు అందించేందుకు అక్టోబర్ 7వ తేదీ ఉదయం 9 గంటల నుండి జగ్గంపేట సెంటర్ లో గల పాత పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేస్తున్నామని ఆరోజు శిబిరంలో నమోదు చేసుకున్న వారికి అందించడం జరుగుతుందని మిగతా వారు ఎవరైనా ఉంటే వారి పేర్లు నమోదు చేసుకుని వారికి తర్వాత ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు మండపాక అప్పన్నదొర, బదిరెడ్డి అచ్చన్న దొర, గల్లా రాంబాబు, కొండ్రోతు శ్రీను, మండల అభివృద్ధి అధికారి, ఏపీఓ కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐఆర్డిఏ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా నిరసన.



కనిగిరి **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** ఐఆర్డిఏ ఏకపక్ష నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎల్ఐసి ఏవోఐ (సిఐటి యు అనుబంధం) ఏజెంట్లు యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి ఎల్ఐసి శాటిలైట్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జోనల్ కమిటీ సభ్యులు సిఎం కొండయ్య మాట్లాడుతూ ఏజెంట్ల యూనియన్ తో సంప్రదింపులు జరపకుండా ఐ ఆర్ డి ఏ ,అక్టోబర్ 1 నుండి నూతన ఎల్ఐసి పాలసీ విధానాలను తీసుకొచ్చిందన్నారు. వీటి వలన ఏజెంట్లకు నష్టం వాటిల్తుందన్నారు. కొత్తగా ఎల్ఐసి లో పాలసీలు ప్రవేశ పెట్టేటప్పుడు, పాలసీలు లలో చేర్పులు, మార్పులు చేసే సమయంలో,ఏజెంట్లు యూనియన్ నాయకులతో సంప్రదింపులు , చర్చలు, జరపాలని ఆయన అన్నారు .కావున ఐఆర్టిఏ విధానానికి వ్యతిరేకంగా ఎల్ఐసి ఏవోఐ అఖిలభారత కమిటీ పిలుపు మేరకు కనిగిరి కార్యాలయం ముందు నిరసన తెలిపారు .అనంతరం శాటిలైట్ బ్రాంచ్ మేనేజర్ పిసిహెచ్చి సుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో డివిజనల్ మరియు బ్రాంచ్ లెవెల్ నాయకులు వికే రావు ,అనూక్ , కైపు వెంకటేశ్వర్లు ,మీనిగ మధుసూదన్ రావు ,నీరుకట్టు శ్రీను మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం స్వాధీనం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు



వేటపాలెం,**(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు వేటపాలెం ఎస్ ఐ ఎం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా మద్యం విక్రయాలు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం మండల పరిధిలోని కొణిజేటి నగర్ కాలనీలో అక్రమంగా మద్యం నిల్వ చేసి అమ్మకాలు నిర్వహిస్తున్నారని వచ్చిన సమాచారంతో సిబ్బందితో దాడి నిర్వహించి 100 క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకొని, ముద్దాయి బొడ్డు వెంకటేశ్వర్లు ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ బాటిల్స్ లో ఓల్డ్ అడ్మిరల్ 180 ఎంఎల్ 50 బాటిల్స్, ఆఫీసర్స్ ఛాయిస్ 180 ఎంఎల్ 50 బాటిల్స్ ఉన్నాయన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన, అక్రమంగా అమ్మకాలు జరిపిన కఠిన చర్యలు తీసుకోబడతాయన్నారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అపర్ణ ఏజెన్సీస్ మెగా ఫర్నిచర్ షోరూమ్ ప్రారంభించిన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్


కాకినాడ జిల్లా, జగ్గంపేట, **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** స్థానిక సర్వీస్ రోడ్లో గల హెచ్డిఎఫ్సి బ్యాంకు దగ్గరలో నూతనంగా ఏర్పాటు చేసిన అపర్ణ మెగా ఫర్నిచర్ షోరూం కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ముందుగా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ ను షాపు యజమానులు పి కిషోర్, సిహెచ్ అజయ్ ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించారు. ఈ సందర్భంగా షాపు యజమానులు కిషోర్, అజయ్ మాట్లాడుతూ ప్రారంభోత్సవ ఆఫర్ గా ప్రతి కొనుగోలుపై రెండు ఉచిత బహుమతులు అందించబడునని అన్ని వస్తువుల పైన ఎక్చ్సేంజ్ సౌకర్యం కలదు అని ఆన్లైన్ ధరల కన్నా తక్కువ ధరలకే ఫ్యాక్టరీ ధరలకే అమ్మబడును అని అన్నారు. మా కన్నా తక్కువ ధరలు ఎక్కడా చాన్సే లేదు అని గంటా పదంగా చెప్పగలం. అన్ని ఎలక్ట్రానిక్స్ వస్తువుల పైన మరియు ఫర్నిచర్ వస్తువుల పైన భారీ డిస్కౌంట్ 0,% పర్సెంట్ వడ్డీ తో ఫైనాన్స్ అందించబడును అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, ఉంగరాల గణేష్, మండపాక అప్పన్న దొర, కంచుమర్తి రాఘవ, వేములకొండ జోగారావు, రాయి సాయి, తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లైస్ హమాలీల బస్తా రేట్లుపెంపు



నిజామాబాద్ జిల్లా **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా "సివిల్ సప్లై స్ కార్పొరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వై . ఓమయ్య" మాట్లాడుతూ సివిల్ సప్లై స్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న హమాలీలు, స్వీపర్ల నూతన రేట్లు, వేతనాలు ఈ సంవత్సరం జనవరి ఒకటో తేదీ నుంచి పెంచి అమలు చేయాలని, అనేకసార్లు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన, పోరాట కార్యక్రమాలు, సప్లై భవన్ ముట్టడి నిర్వహించిన నేపథ్యంలో రాష్ట్ర కమిషనర్ చౌహాన్ గారు యూనియన్ నాయకత్వానికి చర్చలకు ఆహ్వానించడం జరిగిందిలి.ఈ సందర్భంగా నిన్న జరిగిన చర్చలో హమాలీలకు సంబంధించిన కూలి రేట్లు క్వింటాకు 26 రూపాయల నుండి 29 రూపాయలకు పెంచడంతోపాటు దసరా పండుగ సందర్భంగా చెల్లించే బోనస్, స్వీటు, రెండు చెత్తల యూనిఫారం, కుట్టుకూలీ లతోపాటు స్వీపర్ల వేతనాలు పెంచడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ గారికి, రాష్ట్ర ప్రభుత్వానికి ఏఐటీయూసీ తరఫున ధన్యవాదాలు తెలియజేస్తూ, తమ ఐక్యతను చాటుతూ పోరాడి పోరాడి హక్కులు సాధించుకున్న కార్మికులకు జేజేలు ,శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏఐటీయూసీ కార్యాలయంలో స్వీట్లు మంచి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ .దేవేందర్, కోశాధికారి బాజన్న, నాయకులు పవన్ ,వెంకటేష్, రాజశేఖర్, బాబర్, యూనిస్, మోహన్, హైమద్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు





రేపల్లె **(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకొని వివిధ దేవాలయాల్లో అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేశారు. శుక్రవారం స్థానిక బూరుగులమ్మ అమ్మవారి కి గాయత్రీ దేవి అలంకరణ చేశారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో అమ్మవారికి గాయత్రి దేవి అలంకరణ. శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామి దేవాలయం వినాయక స్వామి దేవాలయం లలో అమ్మవార్లకు గాయత్రీ దేవి అలంకరణ చేశారు ఇసుకపల్లిలో ఉన్న శ్రీ భ్రమరాంబ చెన్నమల్లేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారికి గజలక్ష్మి అలంకరణ చేయుటంతో భక్తులు అన్ని దేవాలయాల్లో శరన్నవరాత్రులు సందర్భంగా అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు సేకరించారు

## నిందితుడిపై బాధితుని కుటుంబ సభ్యులు కేసు నమోదు.

దర్యాప్తు చేపట్టిన పోలీసులు..



**(అక్టోబర్ 04 జనం రిపోర్టర్) :** మల్లిసాల గ్రామానికి చెందిన మాతా సత్తిబాబు అనే అసామికి ఇద్దరు అబ్బాయిలు సంతానము. తాను కూలిపని చేసుకుని తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తాను ది 3. 10 .2024 వ తేదీ రాత్రి 9:30 గంటల సమయంలో మల్లిశాల గ్రామ సెంటర్లో పెరుగు ప్యాకెట్ తీసుకుని తిరిగి ఇంటికి వచ్చుచుండగా తన ఇంటి సమీపంలో రోడ్డు మార్జిన్ దిగుచుండగా జగ్గంపేట వైపు నుండి మల్లిసాల వైపు వెళుతున్న 0740 నెంబర్ గల ట్రక్ ఆటో డ్రైవర్ తన ఆటోను అతి వేగంగా, నిర్లక్ష్యంగా, హార్న్ కొట్టకుండా నడుపుకుంటూ వచ్చి మాతా సత్తిబాబు ప్రయానిస్తున్న మోటర్ సైకిల్ 0897 ను డి కొనగా సత్తిబాబు మోటర్ సైకిల్ తో సహా రోడ్డుపై పడిపోగా బలమైన రక్తపు గాయాలు అవ్వగా చుట్టుపక్కల వారు చూసి జగ్గంపేట సిహెచ్ సి కు తీసుకుని వెళ్ళగా డాక్టర్ చెక్ చేసి అప్పటికే చనిపోయినట్లుగా తెలియజేసినారు. కావున మృతుని కుమారుడు అయిన మాతా నాని రిపోర్టుపై జగ్గంపేట కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

# శివన్న ఆధ్వర్యంలో పార్టీకి పూర్వవైభవం వస్తుంది

-కనిగిరి నియోజకవర్గం ఇంచార్జి దద్దాల

-చేపల్లికి శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి నేతలు



కనిగిరి (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : జిల్లా వైసీపీ అధ్యక్షులుగా కొత్తగ నియమితులైన దర్శి శ్యాసన సభ్యులు డాక్టర్ బూచే పల్లి శివప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో పార్టీకి పూర్వవైభవం వస్తుందని కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం ఒంగోలులో జరిగిన బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ప్రమాణస్వీకరంలో దద్దాల పాల్గొని మాట్లాడారు. ఆయన ఆధ్వర్యంలో పని చెయ్యడాని కనిగిరి నియోజకవర్గం కార్యకర్తలందరు సిద్ధంగా ఉన్నారని తెలిపారు.దద్దాల నారాయణ తోపాటు కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తోపాటు ఆరు మండలాల జడ్పిటిసిలు, ఎంపీపిలు, సర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బూచేపల్లికి శుభాకాంక్షలు తెలిపారు

# మరో 14 వేల పెండింగ్ ఖాతాల్లో ఆర్థిక సాయం జమ

-బ్యాంకు ఖాతాల సమస్యలను ప్రభుత్వమే పరిష్కరించింది.

-కలెక్టరేట్ లో సమర్పించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నాం.

-అర్హులైన వారికి తప్పనిసరిగా ప్రభుత్వ సహాయం అందుతుంది.

-ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

-ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : వరద ప్రభావిత ప్రాంతాల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే పరిహారానికి సంబంధించి బ్యాంకు ఖాతాల్లో సమస్యల వల్ల పెండింగ్ లో ఉన్న 18 వేల కుటుంబాలకు గాను 4 వేల కుటుంబాలు ఇప్పటికే ఖాతాలను సరిచేసుకోవడం వల్ల పరిహారం అందిందని.. మిగిలిన 14 వేల కుటుంబాలకు సంబంధించి ఖాతాలను సచివాలయ కార్యదర్శుల ద్వారా ప్రభుత్వమే పరిష్కరించిందని.. వీరికి రెండు రోజుల్లో పరిహారం అందుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఖాతా మనుగడలో లేకపోవడం, మరణించిన వారి పేరిట ఉండడం, మైనర్ పేరిట ఉండడం తదితర కారణాలవల్ల 14 వేల కుటుంబాల కు పరిహారం అందజేయడంలో ఇబ్బంది ఎదురైనట్లు గుర్తించి వాటిని 179 సచివాలయాల కార్యదర్శులు ఆయా కుటుంబాలను సంప్రదించి సరిచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పరిహారం కోసం కలెక్టరేట్లో సమర్పించిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతోందని అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందని, అర్హత ఉన్నవారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ సృజన స్పష్టం చేశారు.

# శ్రీ మహాశక్తి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



చొప్పదండి, (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : శరనవరాత్రుల్లో భాగంగా మండలం లో దేవి నవరాత్రులు అంగరంగ వైభవంగ ప్రారంభం అయ్యాయి. పట్టణ పరిధి లోని విశ్వ బ్రాహ్మణ వీధిలో శ్రీ మహా శక్తి యూత్ క్లబ్ అద్వర్యం లో మొదటి సారి శ్రీ దుర్గా మాత ను నెలకొల్పి పూజలను నిర్వహించారు. మిరుమిట్లు గొలిపేలా మండపాన్ని విద్యుత్ ది పాలతో సుందరంగా తీర్చి దిద్ది అందులో అమ్మవారి ప్రతిమను పెట్టారు. ఈ సందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ దేవి నవరాత్రులు అత్యంత భక్తి, శ్రద్దలతో నియమ నిబంధనలతో నిర్వహిస్తున్నామని వేము కోరిన కోరికలు నెరవేరుతున్నాయని అన్నారు. ఈ తొమ్మిది రోజుల పాటు అమ్మవారు తొమ్మిది అవతారాల రూపంలో అలంకరిస్తామని ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి ఆయా రోజును బట్టి ప్రసాదంగా పులిహార, లడ్డు, చక్ర పొంగలి, బెల్లపు పొంగలి, శెనిగలు, నివేదనగా సమర్పించడం తో పాటు ఈ తొమ్మిది రోజులు ఆయా రోజును బట్టి తొమ్మిది రకాల చీరలతో అమ్మవారిని అలకరిస్తున్నట్లు తెలిపారు. మొదటి రోజున ఉత్తర భారతంలో కలశాన్ని ప్రతిష్టించి, శైలపుత్రి దేవిని గా పూజించారు. ఈ రోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. రెండోరోజు అమ్మవారు వేదమాత శ్రీ గాయత్రీ దేవిగా, మూడో రోజు అమ్మవారు ప్రాణకోటి ఆకలి తీర్చే అన్నపూర్ణ మాతగా, నాలుగోరోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా, ఐదో రోజు అమ్మవారు శ్రీ చండీ దేవిగా, ఆరో రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా, ఏడో రోజు అమ్మవారు సరస్వతీ దేవి రూపంలో, ఎనిమిదో రోజు దుర్గాష్టమి అమ్మవారు ఈ రోజున దుర్గతులను రూపుమాపే దుర్గావతారంలో తొమ్మిదో రోజు మహర్నవమి. ఈ రోజున అమ్మవారు మహిషాసుర మర్ధినిగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు నిర్వాకులు మహ శక్తి యూత్ సభ్యులు తెలిపారు. చివరి రోజు అమ్మవారిని డప్పు చప్పుళ్లతో బాజా బజంత్రీల కోలాట నృత్యాలతో రథం పై గ్రామా ప్రధాన వీధుల గుండా శోభా యాత్ర నిర్వహించనున్నట్లు శ్రీ మహా శక్తి యూత్ క్లబ్ తెలిపారు. శుక్రవారం రోజు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర కీలకం

ఎస్సై బి సురేష్



అమరచింత వనపర్తి జిల్లా (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని అమరచింత ఎస్సై సురేష్ అన్నారు. శుక్రవారం ఆయన వనపర్తి జిల్లా అమరచింత మండలంలోని చంద్రఘడ్ గ్రామంలో సిసి కెమెరా ఏర్పాటు పై మాజీ సర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి గ్రామ పెద్దలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై గ్రామ ప్రజలతో మాట్లాడుతూ గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాలు జరిగినప్పుడు వెంటనే నేరస్తులను గుర్తించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ నాగేశ్వర్ రెడ్డి జెసిబి ప్రభాకర్ నరసింహులు గౌడ్ పసుల రవి మాట్లాడుతూ తమ గ్రామంలో 20 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు తీర్మానించామన్నారు. నాలుగు లక్షల రూపాయలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ఎస్సైతో సుముఖత వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ముందుకు రావడం సంతోషమని అన్నారు. అనంతరం ఎస్ఐకి గ్రామ ప్రజలు 50 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమన్న శంకర్ నల్లారెడ్డి రంగారెడ్డి శ్రీకాంత్ సుధాకర్ రెడ్డి ఆనంద్ తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ సమస్య 90 రోజుల్లో పరిష్కారం,



పటాన్చెరు నియోజకవర్గం, (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : రామచంద్రపురం డివిజన్ శ్రీనివాస్ నగర్ కాలనీ షాపింగ్ సెంటర్ బసండ్ల షాప్ వద్ద నుంచి రామచంద్రపురం డివిషన్లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా మారుతుంది అని కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్, వినత మేరకు ఈరోజు నుంచి 90 రోజుల వరకు డ్రైనేజీ పైప్ లైన్ లో చెత్త చెదారం తొలగించడానికి జలమండలి విభాగం ద్వారా డిసిల్టింగ్ కార్యక్రమాన్ని ఈరోజు లాంఛనంగా కార్పొరేటర్ మరియు స్థానిక వర్తక సంఘం నాయకులతో కలిసి ప్రారంభించడం జరిగింది.వారితో జలమండలి మేనేజర్ అభిషేక్,ఎల్వర్తి మల్లేష్, మల్లేష్, రవి,శ్రీనివాస్ ,ప్రవీణ్, మతిన్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వ రంగ సంస్థలు పట్టించుకోవాలి.....

నగరంలో రాముని గుండాలు, జనగామ శివాలయం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడానికి బృహత్ ప్రణాళిక....



రామగుండం (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వ రంగ సంస్థలు పట్టించుకోవాలని రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు పరిసర ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఆర్ ఎఫ్ సి ఎల్ నిర్లక్ష్యం కారణంగా జల,వాయు,శబ్ద కాలుష్యంతో పరిసర ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద తమ పరిధిలోకి వచ్చే డివిజన్లు ,గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు నిర్వహణ , సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులను ఆదేశించారు. నగరంలో అస్తవ్యస్తంగా వేలాడుతున్న విద్యుత్ తీగలు సరిచేయాలని ఆదేశించారు.ఫుట్ పాత్ లపై ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు.వీధి వ్యాపారులను గుర్తించి వారి వ్యాపారం సజావుగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అదేశి%శీ%చారు. పచ్చదనం పెంపొందించి , ఎల్ ఇ డి లైట్లు ఏర్పాటు చేసి, ఐలాండ్ లు ఏర్పాటు చేసి నగర సుందరీకరణ పనులు చేపట్టాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. నగరంలో రాముని గుండాలు, జనగామ శివాలయం వంటి ఆధ్యాత్మిక ప్రదేశాలు , ఎల్లంపల్లి, సుందిళ్ల రిజర్వా యర్లు, ఉపరితల,భూగర్భ బొగ్గు గనులు ,గోదావరినది ఉన్నందున అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దడానికి ఒక బృహత్ ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ ఆధునీకరించి ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు.నగరంలో టి యు ఎఫ్ ఐ డి సి , డి ఎం ఎఫ్ టి , ఎస్ డి ఎఫ్ తదితర పథకాలతో చేపట్టిన పనుల పురోగతి సమీక్షించారు. ఈ సమావేశంలో రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్, అదనపు కలెక్టర్, కమీషనర్ (ఎఫ్ ఎ సి) అరుణ శ్రీ, ఆర్ ఎఫ్ సి ఎల్ జనరల్ మేనేజర్ ప్రదీప్ వర్షె, సింగరేణి ఆర్ జి వన్ జిఎం లలిత్ కుమార్, నగర పాలక సంస్థ ఎస్ ఈ శివానంద్, సెక్రెటరీ రాజు, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్ ,ముస్తఫా, నాయకులు పాత పెల్లి ఎల్లయ్య ,పెద్దెల్లి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రోజులైనా సింగరేణి పెన్షన్ లు వేయరా...

-సిఎంపిఎఫ్ అధికారులు నిర్లక్ష్యం వీడి వెంటనే పెన్షన్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో వేయాలి....

-లేకుంటే సిఎంపిఎఫ్ ఆఫీసు ను ముట్టడి చేస్తాం.....

-దళిత హక్కుల పోరాట సమితి డిమాండ్....




రామగుండం (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : సింగరేణి లో దశాబ్దాల పాటు పని చేసి పదవీ విరమణ చేసిన అనంతరం వారికి ప్రతి మొదటి తారీఖు న బ్యాంకు లో పడె పెన్షన్ నాలుగు రోజులు గడిచినా సిఎంపిఎఫ్ అధికారులు పెన్షన్ బ్యాంకు లో వేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఉన్న సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ కి పెన్షన్ వేయాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మద్దెల దినేష్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య లు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విద్యానగర్ బ్రాంచి ముందు పెన్షన్ తీసుకుందామని ,బ్యాంకు కు సింగరేణి రిటైర్డ్ కార్మికుల తో కలిసి సిఎంపిఎఫ్ అధికారుల నిర్లక్ష్య వైఖరిపై ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, గత మూడు సంవత్సరాల క్రితం సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ కి సిఎంపిఎఫ్ అధికారులు యూనియన్ ఆఫ్ ఇండియా లో పెన్షన్ వేస్తే, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు దేశం లో ఉన్న బొగ్గు గని రిటైర్డ్ ఎంప్లాయిస్ బ్యాంకు ఖాతాలకు పంపడం వల్ల ప్రతి నెల మొదటి తారీఖు న రిటైర్డ్ ఎంప్లాయిస్ కి సిఎంపిఎఫ్ పెన్షన్ పడెదని, కానీ సిఎంపిఎఫ్ అధికారులు రెగ్యులర్ గా వస్తున్న పెన్షన్ ను అకారణంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు సిఎంపిఎఫ్ పెన్షన్ పంపిణీ విధానాన్ని గత కొన్ని సంవత్సరాల క్రితం మార్చారని వారు ఆరోపించారు. ఎప్పుడైతే పెన్షన్ పంపిణీ విధానాన్ని సిఎంపిఎఫ్ యూబిఐ నుంచి ఎస్బిఐ కి మారడం ప్రతి నెలా మొదటి తారీఖు న బ్యాంకు లో జమ కావలిసిన పెన్షన్ వారం రోజుల వరకు ఎస్బిఐ బ్యాంకు వారు ఆపుతున్నారని వారు ఆరోపించారు. రిటైర్డ్ ఐన కార్మికుల కు తమ అవసరాల కోసం వచ్చే పెన్షన్ ఆలస్యం వల్ల అనేక అవస్తలు పడుతున్నారని వారు పేర్కొన్నారు. మంచిగా పంపిణీ చేసే యూబిఐ నుంచి ఎస్బిఐ కి ఎందుకు మార్చారో చెప్పాలని వారు సిఎంపిఎఫ్ అధికారులను ప్రశ్నించారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ పెన్షన్ కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు వెళితే ఎస్ బి ఐ బ్యాంక్ వాళ్ళు పంపలేదు మేం ఏం చేయలేమని చేతులెత్తేశారని వారు తెలిపారు. ఎస్ బి ఐ కార్పోరేట్ లాభియింగ్ వల్ల సిఎంపిఎఫ్ అధికారులు యూబిఐ బ్యాంకు కు నిలిపి వేశారని ఆరోపణలు వస్తున్నాయి. ఎస్ బి ఐ కార్పోరేట్ లాభియింగ్ వల్ల సిఎంపిఎఫ్ అధికారులు పెన్షన్లు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు నిలిపివేశారని బయట ప్రచారం జరుగుతోందని వారు తెలిపారు. దీనిపై కేంద్ర బొగ్గు గనుల శాఖ అధికారులు స్పందించి పెన్షన్ పంపిణీ విధానాన్ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుంచి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు ఎందుకు మార్చడం జరిగిందో విచారణ జరిపితె వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉందని ఆయన వారు పేర్కొన్నారు. కనుక ఇట్టి కార్పోరేట్ లాభియింగ్ పై కేంద్ర ప్రభుత్వం సిఎంపిఎఫ్ అధికారుల పై, ఎస్ బి ఐ అధికారుల పై విచారణ జరిపి బొగ్గు గని రిటైర్డ్



ఎంప్లాయిస్ కి గతంలో లాగా ప్రతి నెలా మొదటి తారీఖు న బ్యాంకు ఖాతా లలో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు, లేనిచో రిటైర్డ్ ఎంప్లాయిస్ తో కలిసి సిఎంపిఎఫ్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని వారు హెచ్చరించారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియ నిర్వహించడానికి అధికారులు సంసిద్ధం కావాలి

జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



బాపట్ల (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : ధాన్యం సేకరణ ప్రక్రియ నిర్వహించడానికి అధికారులు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ధాన్య సేకరణపై అనుబంధ శాఖల అధికారులతో స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి శుక్రవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. రైతుల సంక్షేమ కొరకు ప్రభుత్వం మద్దతు ధర ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ చెప్పారు. రైతులకు నష్టం జరిగితే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదన్నారు. అక్రమాలు, పొరపాట్లు, తప్పులు జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. నవంబర్ నుంచి ధాన్యం సేకరణ ప్రారంభించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో 2.17 లక్షల ఎకరాలలో ధాన్యం పంటలు సాగుతున్నాయన్నారు. సగటున 5.64 లక్షల టన్నులు ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేసినట్లు తెలిపారు. గతేడాది 29 వేల మెట్రిక్ ధర టన్నులు రైతుల నుంచి సేకరించామన్నారు. ప్రస్తుతం రైతులకు మద్దతు ధర కల్పించాలని ముందస్తు చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో కనీసం 50 వేల మెట్రిక్ టన్నులు సేకరించాలని లక్ష్యంగా నిర్దేశించిందని చెప్పారు. జిల్లాలో 57 రైస్ మిల్లులు ఉన్నాయని, ధాన్య సేకరణకు క్షేత్రస్థాయి సిబ్బందిని సిద్ధం చేసుకుని శిక్షణ ఇవ్వాలన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరించడానికి తేమ యంత్రాలు, బరువు తూచే యంత్రాలు సిద్ధం చేయాలని కలెక్టర్ చెప్పారు. ఎనిమిది లక్షల గోనె సంచులు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని టార్పాలిన్ పట్టలు ముందుగానే మిల్లుల వద్ద ఉంచాలన్నారు. తుపాను వచ్చినా రైతులకు నష్టం జరగకుండా మందస్తుగానే అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ధాన్యం సేకరణకు ముందుగానే అధికారులు గోదాములను పరిశీలించాలన్నారు. అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ చంద్రశేఖర్, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూలపల్లిలో దుర్గమాత అమ్మవారి నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రఘువీర్ సింగ్

-పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.



జూలపల్లి, (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : జూలపల్లి మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ దుర్గామాత నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దుర్గామాత ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, ఉండాలని ఆ అమ్మవారిని ప్రార్థించారు. తదనంతరం రఘువీర్ సింగ్ ఇతర నాయకులు, కమిటీ సభ్యులు మరియు స్వాములతో కలిసి అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేర శ్రీనివాస్, మల్లెత్తుల కనకయ్య, బండి రాజిరెడ్డి, కొమ్మ ఐలయ్య, పొలగాని సతీష్, మల్లెత్తుల నర్సయ్య, బండి స్వామి, బాణాల కొంరయ్య, వేంసాని కొంరయ్య, ఉపేంద్ర చారి, స్వాములు, భక్తులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# మానవసేవే మాధవసేవ నిజ జీవిత నిర్వచనం,

అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన ఫౌండేషన్,




పటాన్చెరు నియోజకవర్గం, (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలో సమాజ సేవ పట్ల నిత్యం తమదైన శైలిలో నిర్వహిస్తున్నటువంటి ఫౌండేషన్ ఈరోజు ఇంకో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. పటాన్చెరువు పట్టణంలో బస్టాండ్ ఆవరణలో బిక్షాటన చేస్తున్న వ్యక్తి అనారోగ్యంతో కిందపడి ఉండడాన్ని గమనించిన కొంతమంది పోలీసులకు సమాచారం అందించగా అతను అప్పటికి మరణించినాడు , అతని గురించి విచారించగా, అతనికి సంబంధించిన వివరాలు ఏమీ తెలియకపోవడంతో, పోలీసు వారు అనాధ గుర్తించి ఫౌండేషన్ కి తెలిపారు, మానవ దృక్పథంతో ఫౌండేషన్ వారు వారి ఆధ్వర్యంలో అంతక్రియలు నిర్వహించడం జరిగింది.

# ఎపి ట్రైకార్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన బొరగం శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలుపుకున్న మండల అధ్యక్షులు మునిశెట్టి నాగు



కుక్కునూరు (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కుక్కునూరు టిడిపి మండల అధ్యక్షులు మునిశెట్టి నాగు ట్రీకార్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.శాలువాలతో సన్మానించారు.తెలుగుదేశం పార్టీ ఇంచార్జిగా పార్టీకి సేవలందించటమే కాకుండా, నాయకులకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజల్లో పేరు ప్రఖ్యాతలు తెచ్చుకుని నియోజకవర్గంలో పొత్తులో భాగంగా సీటు త్యాగం చేయాల్సి వచ్చింది అయిన ఏమాత్రం ఆలోచించకుండా నియోజకవర్గంలో అభ్యర్థి విజయంలో కీలకపాత్ర పోషించటం జరిగింది. ఆ త్యాగాన్ని విస్మరించకుండా గుర్తింపునిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నామినేటెడ్ పదవుల లిస్ట్ లో బొరగం శ్రీనివాసులు కి ఏపీ ట్రైకార్ చైర్మన్ పదవి కేటాయించడం జరిగింది.



పోలవరం నియోజవర్గం ఛాంబర్ లో పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేయడం తన ఛాంబర్ లో వేద పడింతుల ఆశీర్వాదం తీసుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించటం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం బొరగం మాట్లాడుతూ పోలవరం నిర్వాసితు ల సమస్యలు పరిష్కారం గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తానని, పదవిని అలంకారంగా కాకుండా బాధ్యతగా నిర్వర్తించి రాష్ట్రంలో ఉన్న గిరిజనులకు అన్నివిధాలుగా అండగా ఉంటానని తెలియజేశారు. కుక్కునూరు మండలం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పార్కుల పర్యవేక్షణ పై ప్రత్యేక శ్రద్ధ..



పొన్నూరు (అక్టోబర్ 04 జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు 23వ వార్డు అంబేద్కర్ కాలనీలో అంబేద్కర్ పార్కును శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు అధికారులతో కలిసి సందర్శించారు. పార్కులో మౌలిక వసతులపై ఆయన ఆరా తీశారు. సాయంత్రం వేళ చిన్నారులు, వృద్ధులు సేద తీర్చుకునేందుకు బల్లలు ,ఆట వస్తువులు మరమ్మత్తులు చేయటంతో పాటు పార్కులో ఉన్న చెత్తాచెదారం తొలగించి పార్కులో నూరు శాతం ఆహ్లాద వాతావరణం కల్పించాలని ఆయన ఆదేశించారు. అనంతరం నిడుబ్రోలులోని పలు వార్డులను సందర్శించి పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందిని హెచ్చరించారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాన్ని పొన్నూరు పట్టణంలో నూరు శాతం అమలు చేసేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కోరారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com